Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
PRAJA TELEVISION
The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 205 | హైదరాబాద్ | గురువారం 18 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

## మహా నగరానికి
# మరో 50 లింక్ రోడ్లు

### మారనున్న నగర శివారు రూపురేఖలు

### హెచ్ఎండీఏ భారీ ప్లాన్ నగరం మరింత విస్తరించే వ్యూహం

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)



హైదరాబాద్ ఇప్పటికే మహానగరం. రోజురోజుకూ తన పరిధిని విస్తరించుకుంటూ వెళ్తోంది. దేశం నుంచే కాకుండా వివిధ దేశాల నుంచి జనం ఇక్కడికి వచ్చి నివాసముంటున్నారు. శరవేగంగా విస్తరిస్తున్న మహానగర రూపురేఖలు మరింత మార్చేలా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఒక సరికొత్త రవాణా వ్యూహాన్ని సిద్ధం చేసింది. నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు, ఐటీ కారిడార్‌ను ఇతర శివారు మండలాలతో సులభంగా అనుసంధానించేలా మరో 50 కొత్త లింక్ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను అధికారులు ఖరారు చేశారు. ప్రధాన జాతీయ రహదారులు, రేడియల్ రోడ్లను కలుపుతూ సాగే ఈ మిస్సింగ్ లింక్ రోడ్ల ప్రాజెక్టు.. గ్రేటర్ పరిధిలోని ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించడమే కాకుండా, నగర విస్తరణకు కొత్త ద్వారాలు తెరవబోతోంది. హెచ్ఎండీఏ సిద్ధం చేసిన ఈ తాజా రోడ్ మ్యాప్‌లో తూర్పు, ఉత్తర హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు అత్యధిక ప్రాధాన్యత లభించింది. ముఖ్యంగా ఉప్పల్–వరంగల్ హైవేను ఆనుకుని ఉన్న పీర్జాదిగూడ, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధితో పాటు నాగారం, దమ్మాయిగూడ, కీసర రూట్లలో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేలా ఈ లింక్ రోడ్లను డిజైన్ చేశారు. మేడ్చల్, గుండ్లపోచంపల్లి కారిడార్ల నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వైపు తక్కువ సమయంలో చేరుకునేలా అవుటర్ రింగ్ రోడ్ కి సమాంతరంగా, అనుసంధానంగా కొత్త రోడ్డు మార్గాలు ఈ ప్లాన్ ద్వారా అందుబాటులోకి రానున్నాయి.

**రియల్ కదలిక**

లింక్ రోడ్ల ప్రతిపాదన రాగానే ఆయా కారిడార్లలోని రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ఒక్కసారిగా కదలిక మొదలైంది. కొత్త లింక్ రోడ్లు ప్రయాణించబోయే గ్రామాలు, లేఅవుట్లలో భూముల ధరలకు డిమాండ్ భారీగా పెరిగింది. మౌలిక వసతుల కల్పన వేగవంతం కానుండటంతో.. ఓపెన్ ప్లాట్లు, నివాస స్థలాల ధరలు

- మిగతా 2వ పేజీలో



## తలెగరేస్తే మళ్లీ బాంబులేస్తాం

### ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

### ఇరాన్‌తో కుదుర్చుకున్నది కేవలం అవగాహనా ఒప్పందమేనని వెల్లడి

వాషింగ్టన్: అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిందని, ఇక యుద్ధం ఆగిపోతుందని, చమురు, గ్యాస్ ధరలు దిగొస్తాయని ఆశపడిన ప్రపంచ దేశాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెద్ద షాక్ ఇచ్చారు. ఇరాన్‌తో కేవలం అవగాహనా ఒప్పందం(ఎంఓయూ) మాత్రమే

- మిగతా 2వ పేజీలో



## భారత నావికుల భద్రతే ముఖ్యం

### జీ7 సమావేశంలో మోదీ, ట్రంప్ కరచాలనం

### ఈ అంశాన్ని అమెరికా, ఇరాన్ శాంతి ఒప్పందంలో చేర్చాలి

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు మోదీ విజ్ఞప్తి

### ఫ్రాన్స్‌లో జీ7 శిఖరాగ్ర భేటీ సందర్భంగా సమావేశమైన ఇరువురు నేతలు

### హార్మూజ్ జలసంధిని తెరిచి ఉంచాలన్న మోదీ

హార్మూజ్ జలసంధి సహా అంతర్జాతీయ సముద్ర రవాణా మార్గాల్లో భారత నావికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టంచేశారు. బుధవారం ఫ్రాన్స్‌లో జీ7 శిఖరాగ్ర సమావేశం సందర్భంగా మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నావికుల భద్రత అంశాన్ని మోదీ ప్రస్తావించారు. పశ్చిమాసియా సంక్షోభం వల్ల ఆ ప్రాంతంలో భారత నావికులకు ఎదురవుతున్న ఇబ్బందులను ట్రంప్ దృష్టికి తీసుకెళ్లారు. వారికి భద్రత కల్పించే అంశాన్ని ఇరాన్‌తో ప్రతిపాదించిన శాంతి ఒప్పందంలో చేర్చాలని కోరారు. ఇటీవల ఒమన్ తీరంలో వాణిజ్య నౌకలపై అమెరికా సైన్యం వైమానిక దాడులకు పాల్పడడంతో ముగ్గురు భారతీయులు మరణించిన సంగతి

- మిగతా 2వ పేజీలో



## శివసేన యూబీటీలో సంక్షోభం

### థాకరే శిబిరంలో తిరుగుబాటు

### శివసేనలోకి యూబీటీ ఆరుగురు ఎంపీలు!

### పార్టీ, పదవులకు రాజీనామా చేయాలి: ఎంపీ సంజయ్‌రౌత్

ముంబై/న్యూఢిల్లీ, జూన్ 17: దేశ రాజకీయాల్లో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. మహారాష్ట్రలో మాజీ ముఖ్య మంత్రి ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) మరోసారి

- మిగతా 2వ పేజీలో



# ప్రచారంలో పూర్!

### విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం

- స్కూళ్లు.. కాలేజీల్లో అమలు
- రూ.720 కోట్ల వార్షిక బడ్జెట్
- 29 లక్షల మంది స్టూడెంట్స్‌కు మేలు
- ప్రజల్లోకి తీసుకెళ్లలేని ప్రభుత్వం
- అమ్మలను భాగస్వామ్యం చేస్తే ఫలితం

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం మంచి పనులు చేస్తున్నా వాటిని సరైన రీతిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలం అవుతుందా? ఆయా పథకాలు అమలు చేస్తున్నా ప్రభుత్వానికి అనుకున్న మైలేజీ రావడం లేదా? పథకం అమలవుతున్న విషయం కూడా రాష్ట్రంలో నిజమైన లబ్ధిదారులకు తెలియడం లేదా అన్న అనుమానాలు.. ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కారణం.. తాజాగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉచిత బ్రేక్ ఫాస్ట్ పథకం. ఈ విద్యాసంవత్సరం ఆరంభమైన జూన్ 16న ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించినా ప్రచారం చేసుకోవడంలో విఫలమైందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**స్కూళ్లు.. కాలేజీ పిల్లలకు..**

గత విద్యాసంవత్సరం వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మాత్రమే అందేది. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లోని విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా ఉచిత బ్రేక్‌ఫాస్ట్, మిల్క్ స్కీమ్‌ను ప్రారంభించింది. దాదాపు రూ. 720 కోట్ల వార్షిక బడ్జెట్‌తో ప్రి–ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు చదివే 29 లక్షల మంది పేద విద్యార్థులకు రోజూ ఉదయం వేడివేడిగా దోశ, పూరీ, మిల్లెట్ ఇడ్లీలతో పాటు రాగిజావ, పాలు అందిస్తోంది. ఈ పథకం విద్యార్థులకు ఎంత ఉపయోగకరమో.. విద్యార్థి తల్లికి కూడా ప్రశాంతత చేకూర్చే పథకం. ఉదయాన్నే కూలి పనులకు, ఉద్యోగాలకు వెళ్లే పేద, మధ్యతరగతి తల్లులకు తమ పిల్లలు ఖాళీ కడుపుతో బడికి వెళ్తున్నారనే బాధను ఈ పథకం పూర్తిగా దూరం చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో పథకం ప్రారంభంలో తల్లులను కూడా భాగస్వామ్యం చేస్తే బాగుండేదన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఇప్పటికైనా ప్రతి నియోజకవర్గంలో ఒక రోజును ఎంచుకుని, స్కూళ్లలో బ్రేక్‌ఫాస్ట్ సమయానికి విద్యార్థుల తల్లులను ప్రత్యేకంగా ఆహ్వానించాలి. తమ పిల్లలకు ప్రభుత్వం ఎలాంటి పౌష్టికాహారాన్ని అందిస్తోందో వారు స్వయంగా చూసేలా ఏర్పాట్లు చేయాలి. వీలైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేదా విద్యాశాఖ అధికారులు నేరుగా ఆయా పాఠశాలల్లోని తల్లులతో ముఖాముఖి నిర్వహించి, భోజన నాణ్యతపై వారి అభిప్రాయాలను సేకరించాలి. దీనివల్ల ప్రభుత్వానికి క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలు తెలియడమే కాకుండా.. తల్లుల నోటి ద్వారా వచ్చే పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ సోషల్ మీడియా, పబ్లిక్ లోకి వెళ్లి ప్రభుత్వానికి ఊహించని మైలేజ్ తెచ్చిపెడుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.



## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం

### కేంద్రప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రశ్నపత్రాల లీకేజీ

### 'ఛాత్రోం కీ గూంజ్' మహార్యాలీలో రాహుల్‌గాంధీ

కోటా (రాజస్థాన్): ప్రశ్నపత్రాల లీకేజీలు విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నాయని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ మండిపడ్డారు. ఏళ్ల తరబడి కష్టపడి చదివిన యువత జీవితాలు ఒక్క రాత్రిలోనే నాశనం

- మిగతా 2వ పేజీలో

## కాంగ్రెస్‌కు విధ్వంసం తప్ప వికాసం తెలియదు



### 20 లక్షల ఇళ్లు కట్టాకే పొంగులేటి ఓట్లు అడగాలి

### భూమిశిస్తు పెట్టి రైతులను మళ్లీ ఇబ్బంది పెడతారా?

### రాష్ట్రాన్ని సీఎం, మంత్రులు దోచుకుంటున్నారు

### పాలేరు భారాస కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ ఆరోపణ

ఏదులాపురం, కూసుమంచి: ఆరు గ్యారంటీల పేరిట ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి.. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి, మంత్రులు దోచుకుం టున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధ్వజమెత్తారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం లోని వెంకటగిరి వద్ద బుధవారం పార్టీ బీఎల్ఏలకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హిట్లర్ తనకు ఆదర్శమని చెప్పుకొంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో

- మిగతా 2వ పేజీలో

## తరగతి గదుల్లో తెలంగాణ భవిష్యత్తు

### విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణించాలి

### అప్పుడే భవిష్యత్ రాతలు మారతాయి

### సంక్షేమ పథకాలతో బతుకులు మారవు

### ఆరుట్ల టీపీఎస్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### పీవీ, మోదీ, నేను కూడా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకున్న వాళ్లమే..

### విద్యార్థులకు యూనిఫాంతో పాటు 9 రకాల వస్తువులతో కూడిన కిట్‌లు

### బడి పిల్లలకు అల్పాహారం పంపిణీ పథకం ప్రారంభించిన సీఎం

### పిల్లలతో కలిసి బ్రేక్‌ఫాస్ట్, ఫుట్‌బాల్



రంగారెడ్డి జిల్లా: 'ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదల బతుకులు మారవు. అవి కేవలం బతకడానికి మాత్రమే పనికొస్తాయి. భవిష్యత్ తరాల తలరాతలు మారాలంటే ముందు వారు చదువుకోవాలి. ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు, అధికారులుగా రాణించినప్పుడే బతుకులో మార్పు కన్పిస్తుంది. పుట్టి, పెరిగిన ప్రాంతానికి గుర్తింపు లభిస్తుంది. రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తు రంగుల అద్దాల

- మిగతా 2వ పేజీలో

# మహానగరానికి మరో 50 లింక్ రోడ్లు

(మొదటి పేజీ తరువాయి)

చదరపు గజానికి కనీసం రూ.3,000 నుండి రూ.5,000 వరకు తక్షణమే పెరిగే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ మార్కెట్ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. నిన్నమొన్నటి వరకు రవాణా సౌకర్యం సరిగా లేక వెనుకబడిన శివారు భూములు సైతం.. ఇప్పుడు ఈ లింక్ రోడ్ల మాస్టర్ ప్లాన్ ఎఫెక్ట్‌తో హాట్ కేకుల్లా మారుతున్నాయి. ఈ రోడ్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, నిధుల సమీకరణ ప్రక్రియను క్రమబద్ధీకరించేందుకు హెచ్ఎండీఏ ఉన్నతాధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. రోడ్డు కనెక్టివిటీ స్పష్టంగా ఉండటంతో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ల్యాండ్ డెవలపర్లు, బిల్డర్లు పీర్జాదిగూడ, మేడ్చల్, శంషాబాద్ పరిసర బెల్ట్‌లలో వందలాది ఎకరాలలో కొత్త డీటీసీపీ, హెచ్ఎండీఏ అప్రూవ్డ్ లేఅవుట్లు, గేటెడ్ కమ్యూనిటీలను ప్లాన్ చేస్తున్నారు. నగరానికి దూరంగా ఉన్నా సరే, సులభంగా ఐటీ కారిడార్‌కు చేరుకునే వెసులుబాటు లభించనుండటంతో మధ్యతరగతి కొనుగోలుదారులకు, దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఈ శివారు ప్రాంతాలు ఇప్పుడు అత్యంత సురక్షితమైన మరియు లాభదాయకమైన గమ్యస్థానాలుగా మారుతున్నాయి.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం

(మొదటి పేజీ తరువాయి)

అవుతున్నాయని అన్నారు. రాజస్తాన్‌లోని కోచింగ్ హబ్ కోటా నగరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'ఛాత్రోం కీ గూం జ్' మహార్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీతో రాహుల్‌గాంధీ దేశవ్యాప్త విద్యార్థి ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నపత్రాల లీకేజీలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే జవాబుదారీతనం వహించాలని, అసలు సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నీట్, సీబీఎస్ఈ పరీక్షల్లో అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్రప్రధాన్ తక్షణమే రాజీ నామా చేయాలని డిమాండ్ చేశారు.

### విద్యారంగానికి తగ్గిన బడ్జెట్

దేశంలో విద్యావ్యవస్థ ప్రైవేటీకరణ వైపు సాగుతోందని రాహుల్‌గాంధీ ఆరోపించారు. కోచింగ్ ఫీజుల భారం విపరీతంగా పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీలు ఉన్నా ఉద్యోగాలు రాని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. గత పదేళ్లలో విద్యార్థుల ఆత్మహత్యలు 65 శాతం పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించే బడ్జెట్‌ను భారీగా తగ్గించిం దని ధ్వజమెత్తారు. దేశంలో దాదాపు లక్ష ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని ఆరోపించారు. విద్యార్థుల గొంతుకను వినిపించ డానికి, విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి పార్లమెంట్‌తో పాటు వీధుల్లోనూ పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ ర్యాలీ.. రాజకీయ సభ కాదని, విద్యార్థుల భవిష్యత్తు సభ అని రాహుల్ ప్రకటించారు. నీట్, జేఈఈ, సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులను రాహుల్‌గాంధీ స్టేజ్ పైకి ఆహ్వానించారు. వారితో మాట్లాడి వారి కలలు, కోచింగ్‌కు తల్లిదండ్రులు చేసిన ఖర్చుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

### 'ఛాత్రోం కీ గూంజ్' షెడ్యూల్

కోటా నగరంలో ఘనంగా ప్రారంభమైన రాహుల్‌గాంధీ 'ఛాత్రోం కీ గూంజ్' దేశవ్యాప్త పర్యటన షెడ్యూల్ ఖరారైంది. జూలై 10న అలహాబాద్, 11న పాట్నా, 14వ తేదీన ఢిల్లీలో రాహుల్ పర్యటన ముగుస్తుంది. ఈ మూడు నగరాల్లో నిర్వహించే భారీ విద్యార్థి సదస్సుల్లో రాహుల్ ప్రసంగిస్తారని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

# శివసేన యూబీటీలో సంక్షోభం

(మొదటి పేజీ తరువాయి)

చీలడానికి వేగంగా రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ఉద్ధవ్ థాకరే శిబిరంలో తిరుగుబాటు ఎంపీలు.. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు మద్దతు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారనే వార్తలు రాజకీయ వర్గాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ పరిణామం నిజమైతే, 2022లో జరిగిన పార్టీ చీలిక తర్వాత ఉద్ధవ్ థాకరేకు ఇది మరో పెద్ద ఎదురుదెబ్బగా మారనుంది. శివసేన యూబీటీ రెబల్ ఎంపీలకు పార్టీ మారేందుకు రూ.50 కోట్ల ఆఫర్ ఇస్తున్నారని, రూ.15 కోట్లను అడ్వాన్స్‌గా ఇచ్చారని ఎంపీ సంజయ్‌రౌత్ ఆరోపించారు. అలాగే, పార్టీని వీడాలనుకునే అసమ్మతి ఎంపీలు ముందుగా తమ పదవులకు రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. నేడు ముంబైలో శివసేన(యూబీటీ) పార్టీ పార్లమెంటరీ సమావేశం నిర్వహిస్తున్నామని, ఎంపీలందరికీ విప్ జారీ చేశామని తెలిపారు. అంతేకాకుండా పార్టీ మారే ఎంపీలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ ఓంబిర్లాకు వినతి చేశామని తెలిపారు. ఇటీవలి కాలంలో ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులు బీజేపీలో విలీనం అయిన సంగతి తెలిసిందే. మరోవైపు బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత తృణమూల్ కాంగ్రెస్‌లో మెజారిటీ ఎంపీలు ఆ పార్టీ అధిష్ఠానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. వీరంతా కూడా ఎన్డీయేకు మద్దతు తెలుపనున్నారు. ఇదిలా ఉండగానే, మహారాష్ట్రలో మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన యూబీటీ మరోసారి చీలిక దిశగా పయనిస్తోంది. లోక్‌సభలో శివసేన యూబీటీకి తొమ్మిది మంది ఎంపీలు ఉండగా... అందులో ఆరుగురు ఎంపీలు ఉద్ధవ్‌ఠాక్రే నాయకత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తున్నారు. బుధవారం శివసేన యూబీటీకి చెందిన ఆరుగురు ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఒక లేఖ సమర్పించారు. అయితే ఆ లేఖలో ఏముందనే వివరాలు స్పష్టంగా తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఏక్నాథ్ షిండే నేతృత్వంలో ఉన్న శివసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 19న వీరంతా ఆ పార్టీ గూటికి చేరనున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. రాజకీయవర్గాలు దీనిని 'ఆపరేషన్ టైగర్'గా అభివర్ణిస్తున్నా యి. ఈ ఆపరేషన్ అనేది... శివసేన యూబీటీ ఎంపీలను షిండే వర్గంలోకి చేర్చుకునే ప్రయత్నం. అయితే పార్టీ వీడనున్న ఎంపీలపై చర్యలు తీసుకునేలా ఉద్ధవ్ ఠాక్రే ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ క్రమంలోనే ముంబైలో గురువారం జరిగే శివసేన యూబీటీ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి హాజరుకావాలని తమ ఎంపీలందరికీ విప్ జారీ చేసింది. అయితే ఈ సమావేశానికి హాజరుకాని వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలనే ఆలోచనలో ఉద్ధవ్ ఠాక్రే ఉన్నారు.

తాజా పరిణామాలపై శివసేన యూబీటీ సీనియర్ నేత, ఎంపీ సంజయ్ రౌత్ తీవ్రంగా స్పందించారు. శివసేన యూబీటీకి చెందిన కొందరు ఎంపీలు పార్టీ మారేందుకు వారికి రూ.50 కోట్ల ఆశ చూపారని ఆరోపించారు. సంజయ్ రౌత్ న్యూఢిల్లీలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ... తమ పార్టీలో మరోసారి చీలిక వస్తే మహారాష్ట్ర ప్రజలు, శివసేన యూబీటీ ఎంపీలు ఊరుకోరని స్పష్టం చేశారు. 'పార్టీ మారేందుకు రూ.50 కోట్ల రేటు అని... అందులో రూ.15 కోట్లు అడ్వాన్స్‌గా ఇస్తేనే.. వారంతా ఢిల్లీకి రావడానికి విమానం ఎక్కారని ఆరోపించారు.

# తరగతి గదుల్లో తెలంగాణ భవిష్యత్తు

(మొదటి పేజీ తరువాయి)

మేడలు, రంగుల గోడల్లో లేదు. తరగతి గదుల్లోనే ఉంది. విద్యార్థులు తమ తల్లిదండ్రులు ఆత్మగౌరవంతో బతికేలా విద్యలో రాణించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదువును చిన్నతనంగా భావించొద్దు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నప్పటికీ ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నా. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, ప్రస్తుత ప్రధాని మోదీ కూడా ప్రభుత్వ స్కూళ్లల్లోనే చదువుకుని రాణించిన వాళ్లే..'అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. బుధవారం రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీపీఎస్)ను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం బడి పిల్లలకు అల్పాహారం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. అటు నుంచి నేరుగా కిచెన్‌కు వెళ్లి పూరీని వొత్తారు. లైబ్రరీ, ప్రయోగశాల, మ్యూజిక్, డ్యాన్స్ తరగతి గదులను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. క్రీడామైదానానికి చేరుకుని పిల్లలతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు. విద్యార్థులు, టీచర్లతో కరచాలనం చేశారు. గ్రూప్ ఫొటోలు దిగారు. అనంతరం బహిరంగసభలో ప్రసంగించారు.

### మట్టిలో మాణిక్యాలను వెలికితీసేలా..

'విద్యాశాఖ కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నాం. పదేళ్ల పాలనలో విధ్వంసమైన విద్యావ్యవస్థను వికాసం వైపు నడిపించేందుకే టీపీఎస్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ఆరుట్ల టీపీఎస్‌లో ఇప్పటికే 1,814 మంది అడ్మిషన్లు పొందారు. ఒక ప్రభుత్వ పాఠశాలకు నో అడ్మిషన్ బోర్డు పెట్టే పరిస్థితి వచ్చింది. ఇదే విధంగా తెలంగాణలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక టీపీఎస్ నుంచి ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు ప్రభుత్వ పాఠశాలలను పునరుద్ధరిస్తున్నాం. ఆరుట్ల గ్రామం తెలంగాణకు ఆదర్శంగా నిలుస్తుందని విశ్వసిస్తున్నా. ఇక్కడ ప్రారంభించిన టీపీఎస్‌ను ఇతర ప్రభుత్వ పాఠశాలలకు అంకితం చేస్తున్నాం. ఈ స్ఫూర్తి ఆరుట్ల గ్రామానికే



కాదు..తెలంగాణలోని 27 లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులది.

### డిసెంబర్ 9న స్కిల్స్ వర్సిటీ ప్రారంభం

ఒకప్పుడు ప్రభుత్వ బడుల్లో మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు ఉండేవి కాదు. ప్రస్తుతం విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంతో పాటు 9 రకాల వస్తువులతో కూడిన కిట్‌లు అందించే ప్రణాళికతో ముందుకు వెళు తున్నాం. రూ.685 కోట్లతో టెండర్ పిలిస్తే..రూ.3 వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారు. జూలై ఆఖరి వరకు విద్యార్థులందరికీ పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర వస్తువులు అందజేస్తాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా కుల,మతాలకు అతీతంగా 500 మంది విద్యార్థులను ఒకేచోట చేర్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. డిసెంబర్ 9న యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీని ప్రారంభించనున్నాం..'అని సీఎం తెలిపారు.

### మెస్సీని తెస్తే విమర్శించారు..

'2034 ఒలింపిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధనే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీని ఏర్పాటు చేశాం. అకాడమీల్లో ఆడే వాళ్ల కంటే..ఆరుట్ల స్కూలు పిల్లలు బాగా ఆడుతున్నారు. ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ, విద్యార్థులను కలిపి ఫుట్‌బాల్ ఆడించాం. క్రీడలను ప్రోత్సహించేందుకు మెస్సీని తీసుకొస్తే రాజకీయ విమర్శలు చేశారు. కడుపులో కుళ్లు పెట్టుకుని రాజకీయం చేయాలని భావించే వారికి భవిష్యత్తు ఉండదు. ప్రతిపక్ష హోదా కూడా దక్కదు..'అని రేవంత్ ధ్వజమెత్తారు.

### డ్రగ్స్ రహిత సమాజం కోసం 19న ప్రతిజ్ఞ

'తెలంగాణలో గంజాయి, డ్రగ్స్ సమస్యగా మారాయి. సరదాగా మొదలైన అలవాటు ఆ తర్వాత వాటికి బానిసలుగా మార్చుతుంది. డ్రగ్స్, గంజాయి రహిత సమాజం కోసం ఈ నెల 19న ఎల్బీనగర్‌లో వేలాది మంది విద్యార్థులతో ప్రమాణం చేయించబోతున్నాం. విద్యార్థులు తమ తోటి విద్యార్థులు ఎవరైనా గంజాయి, డ్రగ్స్‌కు అలవాటైతే ఆ విషయం వెంటనే ఉపాధ్యాయుల ద్వారా పోలీసులకు చేరవేయాలి. పోలీసులకు మీరే సమాచార వారధులుగా నిలవాలి..'అని సీఎం కోరారు.

### పేదల భూములకు విముక్తి కల్పించండి

ఇబ్రహీంపట్నం: రామోజీ ఫిలింసిటీ ఆక్రమణలో ఉన్న పేదల భూములకు విముక్తి కల్పించాలని కోరుతూ సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, ఇతర నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈ సందర్భంగా వినతిపత్రం అందజేశారు. నాగన్‌పల్లి సర్వే నంబర్ 189లోని పన్నెండెకరాల నాలుగు గుంటల భూమి, 203 సర్వే నంబర్‌లో ఎనిమిదెకరాల భూమిలో 2007లోనే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని సీఎంకు తెలిపారు. పేదలకిచ్చిన ఇంటి స్థలాలను రామోజీ ఫిలింసిటీ యాజమాన్యం ఆక్రమించిందని వివరించారు. ఈ భూమికి విముక్తి కల్పించి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.

# కాంగ్రెస్‌కు విధ్వంసం తప్ప వికాసం తెలియదు

(మొదటి పేజీ తరువాయి)

విధ్వంసం సృష్టిస్తున్నారని, తన అనుచరుల ప్రయోజనాలు, రియల్ దందా కోసం ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో వెయ్యి ఇళ్లు కూలగొట్టించారని ఆరోపించారు. విధ్వంసం తప్ప.. కాంగ్రెస్‌కు వికాసం తెలియదని దుయ్యబట్టారు. రైతులను భూమిశిస్తు పేరిట గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పీల్చిపిప్పి చేస్తే.. భారాస హయాంలో కేసీఆర్ దాన్ని తొలగించారని, ఇప్పుడు మళ్లీ రైతులపై భూమిశిస్తు భారాన్ని మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని కేటీఆర్ ఆరోపించారు. "ఖమ్మం నుంచి కరీంనగర్ వరకు, ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు ఎక్కడికి వెళ్లినా.. ఎవరిని కదిలించినా ఒక్కటే మాట.. మళ్లీ సీఎంగా కేసీఆర్ రావాలని. ఈ విషయంలో ముఖ్యమంత్రికి, మంత్రులకు స్పష్టత ఉంది. అందుకే దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే ధోరణిలో దందాలకు పాల్పడుతున్నారు. రాష్ట్రంలో రెవెన్యూ పడిపోతుంటే.. ఆ శాఖ మంత్రి అవినీతి సామ్రాజ్యం వందల, వేల రెట్లుగా పెరిగిపోతోంది. వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉంటే.. ఆ శాఖ మంత్రి అక్రమాలు రోజుకొకటి బయటపడుతున్నాయి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుంటే.. ఆ శాఖ మంత్రి ఆదాయం, కమీషన్ల దందా జోరుగా సాగుతోంది.

### దివాలా స్థితిలో ఖమ్మం జిల్లా..

రాష్ట్రంలో 20 లక్షల ఇళ్లు ఇచ్చాకే తాను వచ్చి ఓట్లడుగుతానని ఇచ్చిన హామీకి మంత్రి పొంగులేటి కట్టుబడి ఉండాలి. రాష్ట్రంలో కోటి ఎకరాలను వివాదాస్పద జాబితాలో పెట్టి వాటిని దోచుకుంటున్నారు. రెండేళ్ల కిందట పొంగులేటి నివాసంపై ఈడీ దాడి చేసి రూ.వందల కోట్లు పట్టుకున్నా.. కనీసం ఒక ప్రకటన, కేసు కూడా లేదు. దీనిపై భాజపా, కాంగ్రెస్ పార్టీలు ఎందుకు మాట్లాడడంలేదు? శ్రీనివాసరెడ్డి చీకట్లో అదానీ, మోదీల వద్ద మోకరిల్లడమే కారణమా? పొంగులేటి అక్రమాలను భారాస కార్యకర్తలు ఇంటింటికీ ప్రచారం చేయాలి. ముగ్గురు మంత్రులున్న ఖమ్మం జిల్లా ఇప్పుడు దివాలా తీసే పరిస్థితికి వచ్చింది. భారాస పాలనలో ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్టును 80 శాతం పూర్తిచేసి పాలేరు ప్రాంతానికి నీళ్లు తీసుకొచ్చాం. ఖమ్మం జిల్లాకు మెడికల్, నర్సింగ్ కాలేజీలు, అనేక గురుకులాలొచ్చాయి. మరి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రూ.4 లక్షల కోట్ల అప్పుతో ఏం ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేస్తారా? ఎన్నికలు ఎప్పుడొచ్చినా పాలేరులో గులాబీ జెండా ఎగురుతుంది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను భారాస కార్యకర్తలు ఆషామాషీగా తీసుకోవద్దు. ఇటీవల పలు రాష్ట్రాల్లో జరిగిన ప్రక్రియలో ఓట్లు కోల్పోయిన తీరు, ఎన్నికల ఫలితాలను గుర్తుంచుకోవాలి. ప్రతి ఓటును విలువైనదిగా గుర్తించి కాపాడుకోవాలి" అని కేటీఆర్ సూచించారు. ఈ సమావేశంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీలు తాతా మధుసూదన్, రవీందర్‌రావు పాల్గొన్నారు.

# భారత నావికుల భద్రతే ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

తెలిసిందే. దీనిపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. అమెరికా దుశ్చర్యను ప్రజలు ముక్తకంఠంతో ఖండించారు. అమెరికా దాడుల్లో ముగ్గురు భారతీయులు మృతి చెందితే మోదీ ప్రభుత్వం సరిగ్గా స్పందించలేదన్న ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే భారత నావికుల భద్రత గురించి ట్రంప్‌తో భేటీలో మోదీ ప్రధానంగా ప్రస్తావించినట్లు తెలుస్తోంది. వారిద్దరూ భారత్, అమెరికా సంబంధాలు, ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

### హోర్ముజ్ జలసంధిని తెరవాల్సిందే

పశ్చిమాసియా సంఘర్షణను ముగించడానికి డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న కృషిని ప్రధాని మోదీ అభినందించారు. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరే శాంతి ఒప్పందంలో భారత నావికుల భద్రతకు సంబంధించిన నిబంధనలు ఉంటాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. హోర్ముజ్ జలసంధిని తెరిచి ఉంచడం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమని స్పష్టంచేశారు. అక్కడ ఎల్లప్పుడూ స్వేచ్ఛాయుత నౌకాయానికి అనుకూల పరిస్థితులు ఉండాలని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా సముద్ర వాణిజ్య మార్గాల్లో లక్షలాది మంది భారతీయ నావికులు పనిచేస్తున్నారని, వారి భద్రత తమ అత్యంత కీలకమని వివరించారు. అమెరికా, ఇరాన్ ఒప్పందంతో వారి భద్రతకు కచ్చితమైన హామీ లభిస్తుందని ఆశిస్తున్నట్లు మోదీ తెలిపారు. వాణిజ్యం, ఇంధనం, రక్షణ, సాంకేతికత, ప్రజల మధ్య సంబంధాల వంటి అంశాల్లో ద్వైపాక్షిక సహకారం విషయంలో సాధించిన పురోగతిని తాము సమీక్షించామని వెల్లడించారు.

### మోదీ చాలా కఠినమైన వ్యక్తి, కిల్లర్

భారత ప్రధాని మోదీతో అద్భుతమైన సమావేశం జరిగిందని డొనాల్డ్ ట్రంప్ ఉద్ఘాటించారు. మోదీపై ప్రశంసల జల్లు కురిపించారు. సమీప భవిష్యత్తులో భారత్‌లో పర్యటిస్తానని చెప్పారు. "మోదీ చాలా మంచి మని, సౌమ్యుడు, నెమ్మదస్తుడు అని అంటుంటారు. మోదీ అత్యంత అందమైన వ్యక్తి. చూడ్డానికి చాలా బాగుంటారు. అచ్చం దేవదూతలా కనిపిస్తారు. మోదీని చూసి అందరూ ఆశ్చర్యపోతుంటారు. కానీ, నిజానికి నా దృష్టిలో ఆయన చాలా కఠినమైన వ్యక్తి, ఒక కిల్లర్. వ్యాపారం, వాణిజ్య చర్చల్లో మోదీ చాలా కఠినంగా, నిక్కచ్చిగా వ్యవహరిస్తారు. ఆయనకు భారతీయ ప్రజలంటే ఇష్టం, అలాగే అమెరికా అంటే కూడా ఇష్టమే"అని ట్రంప్ వ్యాఖ్యానించారు. భారతదేశాన్ని ఒక ప్రధాన ప్రపంచ శక్తిగా అభివరి?ణంచారు. "మోదీ ప్రధానమంత్రిగా ఉన్నంత కాలం ప్రతి విషయంలోనూ భారత్ కీలక పాత్ర పోషిస్తుందని నేను భావిస్తున్నా. భారత్ ఒక పెద్ద పాత్రను పోషించబోతోంది. నేను వైట్‌హౌస్‌లో ఉన్నంత కాలం అమెరికాలో భారత్‌కు ఒక మంచి మిత్రుడు(ట్రంప్) ఉంటారు. ఒమన్ తీరంలో జరిగిన దాడుల్లో ముగ్గురు భారత నావికులు మరణించిన విషయం నాకు తెలిసింది. వారికి నా సంతాపం తెలియజేస్తున్నా. అది చాలా కఠినమైన వృత్తి, అందులో ఎలాంటి సందేహం లేదు. భారత్‌తో మేము కలిసి పనిచేస్తాం. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం విషయంలో మేము చాలా సమీపంలోకి వచ్చేశాం. ఉద్యోగాలు, ఉపాధి విషయంలోనూ రెండు దేశాలు చక్కగా సహకరించుకుంటున్నాయి"అని ట్రంప్ వివరించారు. 2020లో భారత్‌లోని అహ్మదాబాద్‌లో తనకు లభించిన గౌరవాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. తనను చూసేందుకు భారీగా జనం తరలివచ్చారని, అది తనకు 'గొప్ప సమయం'అని చెప్పారు.

### వచ్చే నెల అమల్లోకి ట్రేడ్ డీల్ మోదీ, స్టార్మర్ ప్రకటన

ఎవియన్--లెస్--బెయిన్స్: భారత్, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మధ్య కుదిరిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం జూలై 15వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటిష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ బుధవారం ప్రకటించారు. వారు ఫ్రాన్స్‌లో జీ7 భేటీ సందర్భంగా సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య సంబంధాలతోపాటు ఒప్పందం అమలుపై చర్చించారు. ఈ ట్రేడ్ డీల్ భారత్--యూకే సంబంధాల్లో ఒక చారిత్రాత్మక మైలురాయి అని మోదీ అభివరి?ణంచారు. ఇది వచ్చే నెల 15న అమల్లోకి రానుండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈమేరకు 'ఎక్స్'లో పోస్టుచేశారు.

### ఫ్రెడరిక్ మెర్జ్‌తో భేటీ

ప్రధాని మోదీ జర్మన్ చాన్స్‌లర్ ఫ్రెడరిక్ మెర్జ్‌తో సమావేశమయ్యారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేయడంపై చర్చలు జరిపారు. పశ్చిమాసియాలోని పరిస్థితులు, రష్యా--ఉక్రెయిన్ సంఘర్షణపై కూడా ఇద్దరు నాయకులు అభిప్రాయాలను పంచుకున్నారు. భారత్, జర్మనీలు కేవలం వాణిజ్య రంగంలోనే కాకుండా, భవిష్యత్తుకు సంబంధించిన వివిధ అత్యాధునిక సాంకేతిక రంగాల్లో కూడా సన్నిహితంగా సహకరించుకుంటున్నాయని మోదీ వివరించారు.

### ఈ ఏడాది ఆఖరు నాటికి ఎఫ్‌టీఏపై సంతకాలు

యూరోపియన్ యూనియన్ అగ్రనేత ఉర్సులా వాన్ డెర్ లేయెన్, ప్రధాని మోదీ కూడా సమావేశమయ్యారు. రక్షణ, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని ఇరువురు నాయకులు నిర్ణయించుకున్నారు. ఈ ఏడాది ఆఖరి నాటికి భారత్, యూరోపియన్ యూనియన్‌లు ప్రతిష్టాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ)పై సంతకం చేయనున్నాయని లేయెన్ తెలిపారు.

### ఎల్లప్పుడూ శాంతి పక్షాన భారత్

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో మోదీ భేటీ అయ్యారు. మానవతా విలువలకు భారత్ ప్రా ధాన్యం ఇస్తోందని మోదీ చెప్పారు. తాము శాంతి పక్షాన నిలుస్తామని స్పష్టం చేశారు. రెండు దేశాల మధ్య సహకారానికి సంబంధించిన అంశాలను తాము సమీక్షించామని పేర్కొన్నారు.

### మోదీ ఉండగా భారత్ వైపు కన్నెత్తి చూస్తే..

తన మిత్రుడు నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ఉండగా ఎవరైనా భారత్‌పై దాడి చేయడానికి సాహసిస్తే తాము వెంటనే రంగలోకి దిగి వారి అంతు చూస్తామని ట్రంప్ హెచ్చరించారు. భారత్‌కు అండగా ఉంటామని ప్రకటించారు. మోదీ పదవిలో ఉండగా భారత్ వైపు కన్నెత్తి చూడొద్దని ముష్కరులను హెచ్చరించారు. భారత్‌తో తమకు అధికారికంగా రక్షణ ఒప్పందం లేకపోయినప్పటికీ సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటామన్నారు. "భారత్, అమెరికాల మధ్య అద్భుతమైన స్నేహ సంబంధాలు ఉన్నాయి. మోదీ నాకు గొప్ప మిత్రుడు. మా మధ్య ఇంతకంటే సన్నిహిత సంబంధం ఉండడం అసాధ్యం. మోదీ ఉన్నంతకాలం భారత్‌కు నా మద్దతు ఉంటుంది. మోదీ స్థానంలో ఎవరైనా కొత్త నాయకుడు వస్తే అప్పుడు ఏం జరుగుతుందో నాకు తెలియదు. మోదీ నాయకత్వంలో భారతదేశం మరింతగా అభివృద్ధి చెందుతూనే ఉంటుంది.

# తలెగరేస్తే మళ్లీ బాంబులేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కుదిరిందని, అది తుది ఒప్పందం కాదని చెప్పారు. ఇరాన్ ఇకనుంచి సరిగ్గా ప్రవర్తించకపోతే మళ్లీ బాంబు దాడులు చేస్తామని హెచ్చరించారు. తద్వారా ఇరాన్ తమ దారికి రాకపోతే యుద్ధం ఎప్పుడైనా ప్రారంభం కావొచ్చని సంకేతాలిచ్చారు. ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 శిఖరాగ్ర సమావేశంలో ట్రంప్ మాట్లాడారు. ఒప్పందంపై అమెరికా, ఇరాన్‌లు శు క్రవారమే సంతకాలు చేయబోతున్నారు. స్విట్జర్లాండ్‌లో ఈ కార్యక్రమం జరుగనుంది. ఇంతలోనే ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు జారీ చేయడం చూస్తే ఆ ఒప్పందం అనుకున్నంత దృఢంగా లేదని స్పష్టమవుతోంది. "ఇరాన్‌తో కుదుర్చుకున్నది తుది ఒప్పందం కాదు. కేవలం ఒక అవగాహన ఒప్పందం మాత్రమే. ఒకవేళ ఇది నాకు నచ్చకపోయినా లేదా ఇరాన్ సరిగ్గా ప్రవర్తించకపోయినా, మేము వెంటనే వారి తలలపైనే బాంబులు కురిపిస్తాం. మళ్లీ కాల్పులు ప్రారంభిస్తాం. ఎందుకంటే గత 47 ఏళ్లుగా వారు(ఇరాన్) దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారు" అని ట్రంప్ ఆక్షేపిం చారు. అవగాహనా ఒప్పందంలో ఏవైనా మార్పులు చేసినా లేదా దానిని పాటించడంలో విఫలమైనా తక్షణమే సైనిక చర్యను ఎదుర్కోవాల్సి వస్తుందని ఇరాన్‌ను హెచ్చరించారు. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం తాలూకు ముసాయిదా పత్రంలోని అంశాలను అమెరికా ఉన్నతాధికారులు బుధవారం బహిర్గతం చేశారు. ఆ అధికారులు చెప్పిన ఆ అంశాలు.. లెబనాన్, ఇరాన్, హోర్ముజ్ జలసంధి సముద్రజలాలు సహా అన్ని చోట్ల అమెరికా తన సైనిక, వైమానిక దాడులను తక్షణం నిలిపేస్తుంది అమెరికా, ఇరాన్‌ను దేశాల గౌరవించు కుంటాయి. ఉమ్మడి ఏకాభిప్రాయంతో 60 రోజుల్లోపు చర్చలను ఫలవంతంగా ముగిస్తాయి అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాక 30 రోజుల్లోపు హోర్ముజ్ దిగ్బంధనాన్ని అమెరికా పూర్తిగా ఎత్తేస్తుంది సంతకాలు పూర్తయ్యాక 60రోజులపాటు సుంకాల్లే కుండా హోర్ముజ్ గుండా నౌకల రాకపోకలకు ఇరాన్ సంపూర్ణ సహాయసహకారాలు అందిస్తుంది ఇరాన్ పునర్ నిర్మాణం, ఆర్థికాభివృద్ధికి మిత్రదేశాలతో కలిసి అమెరికా 300 బిలియన్ డాలర్ల నిధులు సమ కూరుస్తుంది. ఇరాన్‌పై ఐరాస భద్రతా మండలి,



# ప్రైవేట్ పాఠశాలల వ్యాన్లపై ప్రత్యేక తనిఖీలు

• స్వయంగా వాహనాలు నడిపి తనఖీ చేసిన ఎంవీఐ వంశీధర్

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) జూన్ 17:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో గల ప్రైవేట్ పాఠశాలల వాహనాలను తనఖీ చేసారు. పాఠశాల విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ రవాణా శాఖ అధికారులు ప్రత్యేక ఫిట్‌నెస్, తనిఖీలు నిర్వహించారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ఎంవీ ఐ వంశీధర్ స్వయంగా స్కూల్ వ్యాన్లను నడిపి వాటి ఫిట్‌నెస్, భద్రత, తదితర ప్రమాణాలను పరిశీలించారు. ఫిట్‌నెస్ లేని వాహనాలను గుర్తించి చర్యలు తీసుకున్నారు. ఈ చర్యలపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. ఈ సందర్భంగా స్కూల్ వ్యాన్లను నడిపి వాటి బ్రేకులు, స్టీరింగ్, టైర్లు, సీటింగ్ ఏర్పాటు, అత్యవసర భద్రతా సౌకర్యాలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల్లో ఫిట్‌నెస్ ప్రమాణాలు పాటించని కొన్ని వాహనాలను గుర్తించి సంబంధిత యాజమాన్యాలకు హెచ్చరికలు జారీ చేశారు. అలాగే నిర్దేశిత యూనిఫామ్‌లో లేని డ్రైవర్లను కూడా మందలించి, భవిష్యత్తులో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యార్థుల ప్రాణాలకు సంబంధించిన అంశంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, ఫిట్‌నెస్ లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లల భవిష్యత్తు, భద్రత దృష్ట్యా ఇటువంటి తనిఖీలు తరచూ నిర్వహించాలని కోరారు. ఈ తనఖీలలో ఒక పాఠశాల బస్సు పై కేసు బుక్ చేసారని అసిస్టెంట్ ఎం వి ఐ రవాణ శాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు: అగ్రికల్చర్ ఆఫీసర్ రాజశేఖర్ హెచ్చరిక

**ఎల్లారెడ్డిపేట జూన్ 17 (ప్రజా తీర్పు)**



ఎల్లారెడ్డిపేట్, జూన్ 17: నకిలీ విత్తనాలను విక్రయించే డీలర్లు, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ హెచ్చరించారు. రైతులను మోసం చేసే విధంగా నాసిరకం లేదా నకిలీ విత్తనాల విక్రయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. విత్తనాల విక్రయ సమయంలో రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, బిల్లుపై విత్తనాల పేరు, కంపెనీ వివరాలు, లాట్ నంబర్, బ్యాచ్ నంబర్ తదితర వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. రైతులు కూడా విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత బిల్లును భద్రంగా ఉంచుకోవాలని తెలిపారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉన్నందున, అనుమానాస్పద విత్తనాల విక్రయాలపై వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు వ్యవసాయ శాఖ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తోందని రాజశేఖర్ తెలిపారు.



## ఐఐటీలో మంచి ర్యాంకు సంపాదించడం అభినందనీయం

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే, ప్రజాతీర్పు భైంసా) జూన్ 17**

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని జయశంకర్ కాలనీకి చెందిన కిష్టపురం సాయి ప్రణవ్ ఇటీవల వెలువడిన ఐఐటి పరీక్ష ఫలితాల్లో జాతీయస్థాయిలో 11569 ర్యాంకును సాధించిన సందర్భంగా ఆయనకు బుధవారం రోజు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటోను అందజేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ కుటుంబం నుండి ఐఐటీలో మంచి ర్యాంకు సంపాదించడం ఎంతో అభినందనీయమని అన్నారు కష్టపడి చదివి మంచి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రికి జాతికి గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బెజ్జంకి రవీంద్ర చారి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ అమ్ముల సాగర్ భైంసా పట్టణ కోశాధికారి చిలుముల అశోకవర్ధన చారి కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ చారి కలికోట సాయినాథ్ ఎర్రోజు ఆనంద్ కట్ట లవన్ రంగు జయప్రకాష్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామం దిశగా గ్రామపంచాయతీ ముందడుగు

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 17**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండల చాకేపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ జాంబి మౌనిక ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే లక్ష్యంతో గ్రామపంచాయతీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి బదులుగా దీర్ఘకాలం ఉపయోగపడే స్టీల్ వస్తువులను కొనుగోలు చేసి ప్రజా అవసరాలకు వినియోగంలో కి తీసుకు వచ్చింది. ఈ కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాల తగ్గుదలతో పాటు గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉండటానికి దోహద పడుతుంది. అలాగే ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు గ్రామపంచాయతీ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని గ్రామ సర్పంచ్ తెలిపారు. ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణహిత వస్తువులను ఉపయోగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తపాస్ వార్డ్ మెంబర్లు జంబి కమల జంబి భీమయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుంది

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 17(ప్రజాతీర్పు )**



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. బుధవారం కుంటాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయులు, సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, బడికి హాజరుకాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చేలా చూడాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచిస్తూ, అపరిశుభ్రతపై అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్, చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కూడా అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులకు లెక్కలు చేయించి, పలు ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను పరీక్షించారు. పాఠ్యాంశాలతో పాటు విద్యార్థుల నైపుణ్యాల పెంపుపై దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ప్రాంగణంలోని ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించి మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. వసతి గృహాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని ఆదేశించారు. అనంతరం కుంటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలు, రికార్డులను పరిశీలించారు. కాలానుగుణ వ్యాధుల నేపథ్యంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం అందకూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించి, చిన్నారులతో ముచ్చటించారు. విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, తహసీల్దార్ కమల్ సింగ్, ఎంపీడీఓ వనజ, మండల విద్యాధికారి ముత్యం, సర్పంచ్ గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ అమ్మ ...మా గోడు పట్టించుకోండి..!

### కురవి జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో చదివే ఆడపిల్లల గోస చెప్పలేనిది...

**కురవి జూన్ 17 (ప్రజా తీర్పు)**




మహబూబాబాద్ జిల్లా కి 9 కిలోమీటర్ల దూరంలో 850 క్రీశ:నాటి పుణ్యక్షేత్రమైన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కొలువుదీరిన పుణ్యక్షేత్రం కొలువు దీరిన మండలంలోని కష్టాలు ఖమ్మం, తొర్రూరు, మహబూబాబాద్ మధ్యలో ఉన్నది. ఎక్కువగా జన సంచారం ఉన్న మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదివిన విద్యార్థినీ, విద్యార్థులు మేధావులు గొప్ప పేరు తెచ్చుకున్న పాఠశాలలో ఇప్పుడు ఉన్న పాఠశాలలో చదువుతున్న అమ్మాయిలకు సరైన మరుగుదొడ్లు, టాయిలెట్స్ లేక నాన్న తంటాలు పడుతూ ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ పాఠశాల ఎంతోమందికి ఎన్నో ఇచ్చింది అలాంటి పాఠశాలలో కనీసం ఆడపిల్లలు టాయిలెట్స్ రూములకి సరైన డోర్లు లేవు. అమ్మాయిలు బయటకు వెళ్లాల్సి వస్తుందని టాయిలెట్స్ రూములు అబ్బాయిలకు,అమ్మాయిలకు ఎదురు ఎదురుగా ఉండటం విద్యార్థినీల గోస చూడలేనిది. ఎంతో పేరుగాంచిన మండలంలో ఇలా జరగటం ఎంతో సిగ్గుచేటని,కొన్ని లక్షలు పెట్టి దేవాలయాలు అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. ప్రభుత్వ పాఠశాల అయిన ఎంతో ఆదాయం వున్న కురవి మండలం ఎందుకు అట్టడుగులో వెనకకు పోతుందని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఈ పాఠశాలలో చదివే విద్యార్థినీ,విద్యార్థులు కనీసం తాగునీరు లేక సరైన మరుగుదొడ్లు,టాయిలెట్స్ లేక కొంతమంది అమ్మాయిలు మధ్యలో చదువు మానేసే అవకాశం ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ పాఠశాలకు సరైన సౌకర్యాలు కల్పించి ఆడపిల్లల ఆత్మగౌరాన్ని కాపాడాలని కురవి గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఎంతోమంది దాతలు ఎన్నో చేస్తున్నారు. చదువుకునే విద్యార్థుల కోసం మహనీయులు మనసున్న దాతలు ముందుకు రావాలని విద్యార్థుల కోసం పాటుపడాలని విద్యార్థి,విద్యార్థిని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. గతంలో పాఠశాలలో బోరింగ్ ఉండేది దాతలు ఎవరైనా ఉంటే బోరింకు మోటర్ జత చేసి తాగునీరు విద్యార్థిని,విద్యార్థులకు అందించాలని కోరుకుంటున్నారు.

## విజయన్ కుమార్తెను ప్రశ్నించిన ఈడీ

కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కుమార్తె వీణను ఈడీ అధికారులు బుధవారం విచారించారు. ఒక వివాదాస్పద మైనింగ్ సంస్థ నుంచి ఆమె సంస్థకు అనుమానాస్పదంగా పెద్దమొత్తంలో డబ్బు అందిన ఆరోపణలపై ఈడీ కేసు నమోదు చేసింది. వీణా ఉదయం 10.30 గంటలకు ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. ఆమెను సాయంత్రం వరకు విచారించిన అధికారులు పలు వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఈడీ కార్యాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



## అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్ 17**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం గ్రామం రంగధామునిపల్లి అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ జేల్లా అఖిల.అనిల్ కుమార్ చిన్నారులకు బుధవారం రోజు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుంది అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలని చిన్నారులకు అంగన్వాడి కేంద్రం అమ్మబడి లాంటిదని అర్హులైన చిన్నారులను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ స్రవంతి .ఉప సర్పంచ్ ఎనగందుల శ్రీను.వార్డు మెంబర్.అంగన్వాడి టీచర్లు రమాదేవి , రాజేశ్వరి. ఆయాలు. ఆశ వర్కర్లు.తల్లులు, పిల్లలు,గ్రామ.గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి: ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) జూన్ 17**



ఇల్లందు: పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సి ఎం ఆర్ ఎఫ్. ఒక వరమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వైద్యం కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తున్నారనితెలిపారు. రాజకీయాలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని స్పష్టం చేశారు. ఇల్లందు మండలం, పట్టణ పరిధికి చెందిన 55 మంది బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అలాగే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 56 మంది లబ్ధిదారులకు రూ. 56,06,496 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కిరణ్ మిత్ర, ఏఎంసి చైర్మన్ భానోత్ రాంబాబు, 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్, తహసీల్దార్ ఖాసీం,అలాగే పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# తీరు మార్చుకో...అరవింద్..

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 17.**



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మీడియా సమావేశంలో హాట్ కామెంట్స్ ఎంపీ అరవింద్ అనుచరులు చేస్తున్న వాఖ్యల పై స్పందిస్తూ జగిత్యాల మేధావులు ప్రజలకు తెలియజేస్తున్న కేంద్రీయ విద్యాలయం 5ఎకరాల స్థలం కేటాయింపు కు కలెక్టర్ సర్వే చేసి డిప్యూటీ కమిషనర్ కేంద్రీయ విద్యాలయం సంఘటన్ కు 10 రోజుల క్రితం సంబంధిత పత్రాలు పంపించారు. అయినా కేంద్రీయ విద్యాలయం పై ఎంపీ అరవింద్ తీరు మారడం లేదు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటును కావాలని రాజకీయం చేస్తున్నారు. కరీంనగర్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ గారి కృషి తో 2011 లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేశారని 2017 లో 7 ఎకరాల స్థలం లో ఎల్ ఎం డి కి మార్చారని గుర్తు చేశారు. కేంద్రం దేశంలో ప్రతి జిల్లాకు నవోదయ కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయటం జరుగుతుంది అని జగిత్యాల జిల్లా ఏర్పడ్డ 9 ఎండ్ల కు మంజూరు ఇచ్చారని అన్నారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు పాత ఎస్పీ కార్యాలయం కేటాయించడం జరిగింది అని,కొన్ని చిన్నపాటి మరమ్మత్తులు కూడా చేపట్టడం జరిగింది అని, చల్గల్ లో 5 ఎకరాల లో స్థలం కలెక్టర్ గారు కేంద్రీయ విద్యాలయం సంఘటన్ కు పంపారని అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కూడా కృషి చేస్తున్నారు అని అన్నారు. ఎంపీ వైఖరి మారాలని జగిత్యాల మేధావులు ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. గతంలో వాలంతరి క్షేత్రం సేవలు నామ మాత్రంగా ఉండడం వల్ల కోరగానే గత ప్రభుత్వం లో పండ్ల వ్యాపారులకు స్థలం కేటాయించడం జరిగింది. గతం లో మంత్రి గా చేసిన జీవన్ రెడ్డి హయాంలో సైతం వ్యాపారులు షెడ్లు వేసుకొని వ్యాపారం చేశారు. వారికి కూడా డబ్బులు ఇచ్చారా అని ప్రశ్నించారు. కావాలని వ్యక్తిగత దూషణలు,వ్యక్తిత్వ హననం చేయటం తగదు అని ప్రజలు అన్ని గమనిస్తారు అని అన్నారు. డబ్బుల కోసం రాజకీయాలు చేసే వ్యక్తిత్వం తనది కాదని అన్నారు. కేంద్రం చల్గల్ వాలంతరి క్షేత్రం ను శాస్త్ర వేత్తలకు రైతులు కు జాతీయ సహజ వ్యవసాయ శిక్షణ కోసం 2025 ఏప్రిల్ 26 న కేంద్రం రాష్ట ప్రభుత్వనికి వాలంతరి క్షేత్రం ఉపయోగపడాలని లేఖ పంపింది అని దానిలో భాగంగా మంత్రివర్యులు ఉత్తమ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం 2 ఎకరాలు,ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు 10 ఎకరాలు కేటాయించారు అని అన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాలంతరి క్షేత్రంను సహజ వ్యవసాయ ఆర్గానిక్ ఫామ్ కోసం ఉపయోగించాలని ఆలోచన చేస్తున్నాయి అని అన్నారు. కేంద్రీయ విద్యాలయం చల్గల్ అని జీవో తేవడం తో ఇబ్బందిగా మారిందని అన్నారు. అయినా ప్రజల కోరిక మేరకు జిల్లా కలెక్టర్,రెవెన్యూ అధికారులు 5 ఎకరాల స్థలం కోసం పూర్తి సర్వే సిద్ధం చేసిందని కేంద్రీయ విద్యాలయం సంఘటన్ కు పంపారని అన్నారు. ఇప్పటికైనా కేంద్రీయ విద్యాలయం పై రాజకీయాలు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య ,మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, జ్యోతి లక్ష్మణ్ ,పిసిసి సెక్రెటరీ బండ శంకర్, నాయకులు గట్టు సతీష్, మన్సూర్, చాంద్ పాషా, కొత్తమోహన్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, కమల్ ,బాలముకుందం, దుమల రాజకుమార్, అచ్యుత్ రావు ,నారపాక రమేష్, ప్రశాంత్ రావు ,బీరం రాజేష్, సాయి, ముఖేష్ ఖన్నా ,కూతురు రాజేష్ , క్యదసు నవీన్, రామకృష్ణ రెడ్డి ,నలువల సురేష్, మల్లేశం గౌడ్ ,శ్రీనివాస్, ఆరుముల్ల పవన్ ,సత్తన్న, నరేష్ ,చెట్టే మహేందర్, గంగాధర్ ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు...

## జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్....

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 17**



ఎరువుల గోదాంలు మరియు విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ. బుధవారం జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామం లోని పీఏసీఎస్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియా అప్ ద్వారా విక్రయాల ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రైతులకు కావలిసిన యూరియా నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. అప్ ద్వారా యూరియా బుక్ చేసుకుని కొనుగోలు చేయాలని సూచించారు. సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన గోదాముల నిర్మాణానికి సంబంధించి పనులు తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ ను ఆదేశించారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూరు గ్రామంలో గోదాముల నిర్మాణానికి సంబంధించి ప్రదిపాదిత స్థలాన్ని పరిశీలించారు. జిల్లాలో పెరుగుతున్న పంటల దిగుబడికి అనుగుణంగా గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాబార్డ్ సహకారంతో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రతిపాదిత గోదాముల నిర్మాణం తో జాబితాపూరు ప్రాంతం జిల్లాలో ధాన్యం నిల్వ కేంద్రం గా మారుతుందని అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గోదాముల నిర్మాణాన్ని పరిశీలించారు. అదేవిధంగా అంతర్గాం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో జిల్లా సహకార అధికారి చెరుకు మనోజ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్, ఏ డి ఏ నాయక్, రూరల్ తాశీల్దార్ హాకీం మరియు తదితరులు ఉన్నారు.

## గ్రామస్తులతో కలిసి జమ్మి మొక్క ప్రతిష్టాపన చేసిన మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్

- మన సంస్కృతి – మన చెట్టు

**ఖానాపూర్, జూన్ 17, ప్రజాతీర్పు ప్రతినిధి:**



ఈరోజు గ్రామ పంచాయతీ పరిధిలో రైతు వేదిక వద్ద గ్రామస్తులతో కలిసి జమ్మి మొక్కను ప్రతిష్టించడం జరిగింది. – జమ్మి చెట్టు నాటుదాం. పర్యావరణాన్ని కాపాడుదాం. పచ్చని ఖానాపురం.. మన లక్ష్యం. దసరా పండుగ సందర్భంగా శమీ వృక్షం ప్రాధాన్యతను గుర్తుచేస్తూ, ఖానాపూర్ మండలం ఖానాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదిక వద్ద "జమ్మి మొక్క" ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ, "జమ్మి చెట్టు మన సంస్కృతికి, ఆచారాలకు ప్రతీక. శ్రీరాముడు అజ్ఞాతవాసం వెళ్లే ముందు, పాండవులు అజ్ఞాతవాస ఆయుధాలను దాచింది ఈ జమ్మి చెట్టు కిందనే. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. హరితహారం లక్ష్యసాధనకు ఇది మనందరి బాధ్యత" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు వేములపల్లి వెంకట ప్రసాద్ రావు,గుండ్లపల్లి విజయ్, చలిగంటి మల్లికార్జున్,గ్రామ పెద్దలు బొబ్బ విద్యాసాగర్ రావు,బోడ దేవా, మచ్చిక అశోక్, నంద్యాల వినయ్ రెడ్డి, రెడ్డి నాగార్జున రెడ్డి, మేడిద కుమార్, కోయగూర కుమార స్వామి, వేముల వెంకటేశ్వర రావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు,మద్రి రామస్వామి, పరుచూరి నరేంద్ర, వీరమళ్ళ శ్రీనివాస్, యాకయ్య, మల్యాల పోశెట్టి, భూక్య నవీన్, పల్నాటి శ్రీనివాస్,దాసి శ్రీనివాస్, సిఏ లు శ్రీలత, హంసరాణి, యువజన సంఘ సభ్యులు, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కకు నీళ్లు పోశారు.

## ప్రధమ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట జూన్ 17 ప్రజా తీర్పు**



నల్లబెల్లి మండలం దస్తగిరిపల్లె గ్రామ పార్టీ అధ్యక్షుడు మందటి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు కీ,,శే,, మందటి లక్ష్మణ్ రెడ్డి ప్రధమ వర్ధంతి సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని లక్ష్మణ్ రెడ్డి చిత్రపటానికి పుష్పాలు సమర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఉప సర్పంచులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాసర,ముధోల్ మండల కేంద్రలలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా ) జూన్ 17**

నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, అనంతరం ముధోల్ మండల కేంద్రంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనానికి శంకుస్థాపన మరియు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం.ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ.1 కోటి వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రెయినేజీ పనులకు భూమిపూజ చేసి పనులనుప్రారంభించారు.స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామ పరిశుభ్రతను మరింత మెరుగుపర్చేందుకు చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన నూతన వాహనాలను ప్రారంభించారు.అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్ఠాత్మక గృహ నిర్మాణ పథకమైన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో మరమ్మతులు చేపట్టి ఆధునీకరించిన పోస్టుమార్టం గదులను పునఃప్రారంభించారు.గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన నూతన బోర్‌వెల్‌ను కూడా ప్రారంభించారు. ముధోల్ లో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే,ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు, మౌలిక వసతులు, పారిశుధ్య సదుపాయాలు, తాగునీటి సౌకర్యాలు అందించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు,మండల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ ఇండ్లు

**నర్సంపేట జూన్ 17 ప్రజా తీర్పు**



దశాబ్ద కాలంగా నిరీక్షించిన నెరవేరని కల..నేడు ప్రజాపాలనలో ఇందిరమ్మ ప్రభుత్వంలో నిరుపేదల సొంతింటి కల నెరవేరుతుందని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు ఖానాపురం మండలం మంగళవారపేట గ్రామంలో ఆబర్ల సరళ మల్లేష్, కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఇంటి నిర్మాణం పూర్తి చేయగా, ఇల్లు గృహప్రవేశానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి,లబ్దిదారుని కుటుంబ సభ్యులకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు...లబ్ధిదారులు మాట్లాడుతూ అడగకముందే మాకు గూడు అందించినందుకు సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు,ఉప సర్పంచ్,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# యూరియా బుకింగ్ యాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేకోరం కనకయ్య జిల్లా కలెక్టర్ అంకిత్

- ప్రతి రైతుకు తగినంత ఎరువులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం -- ఎమ్మెల్యే కోరం కనకయ్య

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) జూన్ 17**



టేకులపల్లి :రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను సులభంగా బుక్ చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ .బుధవారంటేకులపల్లిమండలంలోని బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ అవసరాల కోసం సుమారు 40 వేల మెట్రిక్ టన్నుల యూరియాఅవసరమవుతుందని, ప్రస్తుతం 15 వేలమెట్రిక్.టన్నులయూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులకు అవసరమైన మేరకు యూరియా సరఫరా చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందన్నారు. యూరియాను అవసరానికి మించి వినియోగించడం వల్ల భూసార సాంద్రతతగ్గిపోవడంతో పాటు భవిష్యత్తులో అధిక మొత్తంలో ఎరువులు వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచించే శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ సమతుల్య ఎరువుల వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో మొక్కజొన్న సాగు జరిగిందని, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నందున రైతులు పంటల వైవిధ్యీకరణ, పంట మార్పిడి పద్ధతులను అవలంబించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. టేకులపల్లి మండలంలో ఐదు రైతు వేదికల ద్వారా యూరియా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 18001237157 సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూప్రతి రైతుకు తగినంత ఎరువులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గత సీజన్‌లోరికార్డుస్థాయిలోమొక్కజొన్నను 2400 మద్దతు ధరకు కొనుగోలు చేసి, 1800 కు ప్రభుత్వం విక్రయించిందని నష్టాన్ని ప్రభుత్వమే భరించి రైతులకు అండగా నిలిచినట్లు తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వంపై కొందరు తప్పుడుప్రచారాలుచేపడుతున్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా రైతులు ఇంటి నుంచే యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించడం కూడా అందులో భాగమేనన్నారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తూ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. అనంతరం ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకున్న రైతులకు యూరియా బస్తాలను జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే. కోరం కనకయ్యచేతులమీదుగాఅందజేశారు. టేకులపల్లి పర్యటనలో భాగంగా ఏ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు ధారావత్ చుక్కి, భర్త టిక్లీ నిర్మిస్తున్న ఇంటిని సందర్శించి నిర్మాణ పనుల పురోగతి, నిధుల విడుదల తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరగా గృహ ప్రవేశం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లక్కినేని సురేంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, సర్పంచ్ బోడ బాలు, కొత్తగూడెం ఆర్‌డీఓ మధు, సహకార శాఖ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర,జిల్లా నాయకులు నూకల నరేష్ రెడ్డి జయంతి

- డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్.జాటోత్ రామచంద్రనాయక్ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి

**కురవి జూన్ 17 ((ప్రజా తీర్పు**

మంచికి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన వ్యక్తి,రాష్ట్ర రాజకీయాలలో కీలక పాత్ర పోషించిన సంవత్సరం క్రితం పరమపదించిన స్వర్గీయ నూకల నరేష్ రెడ్డి విగ్రహానికి డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డా.రామచంద్రు నాయక్ పురుషోత్తమాయగూడెం ఫాం హౌస్ లో నూకల నరేష్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్.జాటోత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ నూకల నరేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,ప్రజా సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేసిన నాయకుడని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై పార్టీ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నరేష్ రెడ్డి ఆశయాలను కొనసాగించడం ద్వారా వారికి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు,అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నూకల అభినవ్ రెడ్డి,డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వెంపటి నరేష్,కురవి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని నూకల నరేష్ రెడ్డి కి ఘనంగా నివాళులర్పించారు.



## రామచంద్రపురం గ్రామంలో కరెంట్ సమస్యకు పరిష్కారం

### సర్పంచ్ గుగులోత్ వనిత మంగీలాల్

**(పగడాల రామారావు ప్రజా తీర్పు బయ్యారం మండల) ప్రతినిధి జూన్ 17**

బయ్యారం. స్థానిక మండల పరిధి రామచంద్రపురం గ్రామంలోని గంగమ్మ తల్లి గుడికి సమీప ప్రాంతంలో చాలా రోజులుగా కరెంట్ లైన్ లేకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గుగులోత్ వనిత మంగీలాల్ ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి కరెంట్ లైన్ ఏర్పాటు చేయించారు. దీంతో ఆ ప్రాంత ప్రజలకు విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని సర్పంచ్ గుగులోత్ వనిత మంగీలాల్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి ఇదే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు.




## నిర్మల్ పోలీస్...మీ పోలీస్

- భైంసాలో బుధవారం ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 17(ప్రజాతీర్పు ):**

నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 11 మంది అర్జిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

### పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష

ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.



## నూతన గ్రామ సమాఖ్య భవనానికి శంకుస్థాపన భూమి పూజ చేసిన డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్...

**కురవి జూన్ 17 (ప్రజా తీర్పు)**

కురవి మండలం లోని రాజోలు గ్రామంలో నూతనంగా సమాఖ్య భవనానికి డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డా.రామచంద్రు నాయక్ భూమి పూజ చేసి నారికేళ సమర్పించి శంకుస్థాపన చేశారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలలో భాగంగా మహాలక్ష్మి బస్సు,వడ్డీ లేని రుణాలు,బ్యాంకు లింకేజీ ,శ్రీనిధి రుణాలు,గృహ జ్యోతి,మహిళా సంఘ సభ్యులకు ఇన్సూరెన్స్, ఎంటర్ప్రైజెస్, సన్న బియ్యం,వివిధ పథకాల పైన అవగాహన కల్పించడం జరిగింది. మహిళా సంఘాలకు సమావేశాలు నిర్వహణ తదితర కార్యక్రమాల కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామ సంఘాలకు నూతన బిల్డింగ్స్ ను అనుమతిచ్చామని తెలియజేశారూ.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో కె.వీరబాబు,సర్పంచ్ బాణోత్ మంగమ్మ, ఉప సర్పంచ్ కోక్కు శ్రీనివాస్,సీసీ సతీష్,ఎపియం దుర్గారావు,కురవి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం,పిఎసిఎస్ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి,జిల్లా నాయకులు బండి శ్రీను, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు రజనీ కాంత్,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప,కోశాధికారి శారద,జి పి సెక్రటరీ,గ్రామ సంఘం అధ్యక్షుల సాయి, ఉమా మయూరి వివో సుబ్బలక్మి,గణపతి వివో స్వప్న,వివోఏలు సుభద్ర, ఉమా, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## నిర్ణిత గడువులోగా వంద శాతం ఈ-కేవైసీ పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 17(ప్రజాతీర్పు ):**

జిల్లాలో ఎల్‌పీజీ వినియోగదారుల ఈ-కేవైసీ ప్రక్రియ నిర్వహణపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సంబంధిత అధికారులు, ఎల్పీజీ సరఫరాదారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 30వ తేదీలోగా ఈ-కేవైసీ ప్రక్రియ 100శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటివరకు పూర్తిచేసిన ఈ-కేవైసీ ప్రక్రియ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఈ-కేవైసీ పూర్తి చేయని వినియోగదారులను గుర్తించి వారి కోసం ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని సూచించారు. సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఎస్ఎంఎస్ ల ద్వారా వినియోగదారులకు తెలియజేయాలన్నారు. ప్రతి వినియోగదారుడు సులభంగా ఈ-కేవైసీ చేయించుకునేలా వీలు కల్పించాలని పేర్కొన్నారు. నిర్ణీత గడువు తేదీ లోపు ప్రక్రియను పూర్తి చేయని ఎల్‌పీజీ సంస్థలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, ఎల్పీజీ డీలర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## బాసర ట్రిపుల్ ఐటీలో అసలు ఏం జరిగింది ?

### విషయం బయటకు రాకుండా అధికారుల ప్రయత్నాలు..

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు బైంసా) జూన్ 17**

బాసర ట్రిపుల్ ఐటీ లో బుధవారం మధ్యాహ్నం ఓ ఘటన జరిగినప్పటికీ, ట్రిపుల్ ఐటీ యాజమాన్యం బయటకు రాకుండా గోప్యత పాటించటంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఓ విద్యార్థి ట్రిపుల్ ఐటీ లోని పై అంతస్తు నుండి దూకినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతుంది. ఈ ఘటన ప్రమాదవశాత్తు, లేదా ఇంకేమైనా కారణాలు ఉన్నాయా.. అనే విషయాలు తెలియాల్సి ఉంది. అయితే ఈ విషయాన్ని ట్రిపుల్ ఐటీ అధికారులు బయటకు పోకుండా జాగ్రత్తలు పాటించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిత్యం ట్రిబుల్ ఐటీ లో ఏదో ఘటన చోటు చేసుకోవటం, వార్తతో బయట ప్రపంచానికి తెలియడంతో జీర్ణించుకోలేని సంబంధిత అధికారులు ఘటన విషయం మీడియాకు తెలియకుండా ప్రయత్నాలు చేస్తున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనా ఈ ఘటనపై ట్రిబుల్ ఐటీ అధికారులు స్పందించకపోవడంపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## కోరుట్ల పోలీసుల చాకచక్యంతో ఆటో చోరీ కేసు ఛేదన

- నిందితుడి అరెస్టు - దొంగిలించిన ఆటో స్వాధీనం

**కోరుట్ల జూన్ 17 ప్రజాతీర్పు**

జగిత్యాల జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఆటో చోరీ కేసును పోలీసులు వేగంగా ఛేదించి, నిందితుడిని అరెస్టు చేసి దొంగిలించబడిన ఆటోను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, మొహమ్మద్ అజర్ అనే వ్యక్తి తన ప్యాసింజర్ ఆటో రిక్షా (టూ-02-ఖదీ-7230)ను జూన్ 15న కోరుట్ల రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రదేశంలో ఉంచి కుటుంబ సభ్యులతో కలిసి కరీంనగర్‌కు వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి ఆటో కనిపించకపోవడంతో కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ప్రత్యేక బృందాలతో వాహన తనిఖీలు నిర్వహించిన పోలీసులు జూన్ 17న వేములవాడ రోడ్డులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో అతను నార్సింగి గ్రామానికి చెందిన ఖాలిద్ బిన్ మహమ్మద్ (41), డ్రైవర్‌గా గుర్తించారు. కోరుట్ల రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రదేశం నుంచి ఆటోను దొంగిలించినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు.నిందితుడి సమాచారంతో అల్లమయ్యగుట్ట శివారులో దాచిపెట్టిన ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు రిమాండ్ విధించింది.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు సూచిస్తూ, వాహనాలను భద్రంగా పార్కింగ్ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

# తానూర్ మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు బైంసా) జూన్ 17**



నిర్మల్ జిల్లా తానూర్ మండల కేంద్రంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పేదల గృహ కలను సాకారం చేసేందుకు కట్టుబడి ఉందని, ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే మండల కేంద్రంలో రూ.20 లక్షల ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రజల రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు.

### బెంబర్ గ్రామంలో రూ.50 లక్షల చెక్‌డ్యాం నిర్మాణానికి భూమిపూజ

రైతుల సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా మరో ముందడుగు -- ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

బెంబర్ గ్రామంలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న చెక్‌డ్యాం పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయమే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, రైతు బలపడితేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. వర్షాకాలంలో వృథాగా వెళ్లిపోతున్న నీటిని నిల్వ చేయడం ద్వారా భూగర్భ జలాల మట్టం పెరిగి బోర్లు, బావుల్లో నీటి లభ్యత మెరుగుపడటంతో పాటు రైతులకు సాగునీటి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని వివరించారు. ప్రస్తుతం తగ్గుతున్న భూగర్భ జలాలు, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నీటి సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. చెక్‌డ్యాంలు, కుంటలు, చెరువుల అభివృద్ధి ద్వారా నీటి వనరులను పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల నాయకులు, గ్రామస్తులు, రైతులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## సామూహిక అక్షరాభ్యాసం... అభినందనీయం..

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 17.**

జగిత్యాల పట్టణంలోని 12వ వార్డు పరిధిలో గల అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం అక్షరాభ్యాసం మరియు చిన్నారుల నమోదు కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. స్థానిక వార్డు కౌన్సిలర్ గౌరవనీయులైన బోయినపల్లి ప్రశాంత్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యి అభినందించారు.

**కార్యక్రమ ముఖ్యాంశాలు:**

పిల్లలకు ఘన స్వాగతం: అంగన్‌వాడీ కేంద్రంలో కొత్తగా నమోదైన చిన్నారులకు పూల వర్షంతో ఘనస్వాగతం పలికారు. అక్షరాభ్యాసం: అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన మరియు సరస్వతీ పూజ నిర్వహించి, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. యూనిఫాం పంపిణీ: అంగన్‌వాడీ కేంద్రానికి హాజరవుతున్న చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. అన్నప్రాసన: ఆరు నెలలు నిండిన శిశువుకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అవగాహన: అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందుతున్న సేవలు, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు మరియు చిన్నారుల పోషణపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ జయప్రద, ఏ.సి.డి.పి.ఓ రాజశ్రీ, సూపర్వైజర్లు స్వరూప రాణి, మమత, కవిత రాణి, అంగన్‌వాడీ టీచర్లు శ్యామల, సుజాత, రజిత, మమత, స్వప్న, తదితర సిబ్బంది, తల్లులు మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇరాన్ ఎంవోయూ ఫైనల్ కాదు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్య ప్రవర్తన మరోసారి బయటపడింది. ఇరాన్‌తో యుద్ధం ముగించడానికి కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం(ఎంవోయూ) అంతిమం కాదని ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ సరిగ్గా ప్రవర్తించకపోతే మళ్లీ బాంబు దాడులు ప్రారంభించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. స్విట్జర్లాండ్‌లో అవగాహన ఒప్పందంపై అమెరికా, ఇరాన్ అధికారికంగా సంతకం చేయడానికి రెండు రోజుల ముందు ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 శిఖరాగ్ర సమావేశంలో ట్రంప్ నుంచి ఈ ఘాటైన వ్యాఖ్యలు రావడం ఒప్పందం బలహీనతను సూచిస్తున్నది.



## పాఠశాల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 17**

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్లక్ష్యానికి తావు లేకుండా నిర్మాణ పనులు నిర్వహించాలని, నిర్మాణ సామగ్రి నాణ్యత, భద్రతా ప్రమాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న వసతులు, విద్యా సదుపాయాలు, భోజనం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల కూడా శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు నమోదు, అకడమిక్ రికార్డులు, ఇతర పరిపాలన రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థుల అభ్యాస స్థాయిలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం, క్రమశిక్షణ, నాణ్యమైన బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. వంటగది, స్టోర్ రూమ్, తరగతి గదులు, వసతి గదులు, ఇతర సౌకర్యాలను పరిశీలించి విద్యార్థినుల సంక్షేమం, భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలి

- అధికారులు సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి
- రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి.చంద్రశేఖర్ రెడ్డి

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 17**




సమాచార హక్కు చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని, ప్రభుత్వ శాఖలు అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా లోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రాష్ట్ర సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి జిల్లా అధికారులకు సమాచార హక్కు చట్టం--2005 ( ఆర్ టి ఐ ూాష్--2005) సమర్థవంతమైన అమలు, ప్రజలకు సమాచారాన్ని సకాలంలో అందించడం, చట్టంలోని నిబంధనలను ఖచ్చితంగా పాటించడం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు సమాచారాన్ని పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందించడం ప్రతి ప్రభుత్వ అధికారి బాధ్యత అని, సమాచార హక్కు చట్టం లక్ష్యాలను సాధించేందుకు అధికారులు చట్ట నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనమని, చట్టం ప్రకారం 30 రోజులలోపు సమాచారం ఇవ్వాలని, గడువు దాటితే సమాచారాన్ని ఉచితంగా అందించాల్సి ఉంటుందని తెలిపారు. సమావేశంలో జిల్లాలోని అన్ని శాఖల ప్రథమ అప్పీళ్ల అధికారులకు (ఫస్ట్ అపిల్లెట్ అథారిటీస్ ), ప్రజా సమాచార అధికారులకు (ూాxాం), సహాయ ప్రజా సమాచార అధికారులకు (ూాxాం) సమాచార హక్కు చట్టం--2005 లోని ముఖ్యమైన నిబంధనలు, దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన కాలపరిమితులు, అప్పీళ్ల నిర్వహణ, సమాచారాన్ని అందించడంలో పాటించాల్సిన విధివిధానాలపై అవగాహన కల్పించారు. ప్రతి అధికారి సమాచార హక్కు చట్టంలోని అన్ని నిబంధనలను పూర్తిగా తెలుసుకోవాలని, అందిన ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించాలని, సమాచార హక్కు చట్టాన్ని ఎప్పటికీ నిర్లక్ష్యం చేయరాదని, అత్యున్నత ప్రాధాన్యతతో అమలు చేయాలని తెలిపారు. కమిషన్ ముందు అప్పీళ్ళ పరిష్కార సమయంలో ప్రజా సమాచార అధికారులు (ూాxాం) తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ అందించిన సలహాలు, సూచనలు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. సమాచార హక్కు చట్టం అమలులో మరింత సమర్థవంతంగా పని చేసి ప్రజలకు సత్వర సేవలు అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లాలోని పెండింగ్ లో ఉన్న అప్పీళ్ళ దరఖాస్తులను ప్రభుత్వ శాఖల వారీగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీలేట్ అథారిటీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) జూన్ 17:

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలంలో లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల కొరకు లబిద్దారులు కరీంనగర్ వెళ్లే పరిస్థితి ఉండేదని,నేడు ప్రజా ప్రభుత్వంలో ధర్మపురి నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లోనే లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. నలుగురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటు 91 మంది లబ్ధిదారులకు రూ 31 లక్షల 3వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కరీంనగర్ లో అందించే వారని ఇది పేద ప్రజలకు భారంగా ఉండేదని మంత్రి అన్నారు. మొదటి విడత పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇళ్లు పూర్తి కావస్తున్నాయని,గృహ ప్రవేశాలకు వెళ్లిన సందర్భంలో పేదల ముఖాల్లో ఆనందం కనిపిస్తుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

**గౌడన్న లకు అండగా నిలుస్తాం..**

వెల్గటూర్ మండలం జగదేవ్ పేట గ్రామంలో ఇటీవల దగ్ధమైన ఈత వనాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. అగ్ని ప్రమాదంతో జరిగిన తీరును, నష్టం వివరాలను స్థానిక గౌడ సంఘం నాయకులు మంత్రికి వివరించారు. నష్టపోయిన గౌడన్నలకు ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయం అందిస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. జగదేవ్ పేట గ్రామంలో బైపాస్ రోడ్డు నిర్మాణం తో పాటు పెద్దమ్మ ఆలయంలో బోరుబావి తవ్వించడంతో పాటు ఎస్సీ కమ్యూనిటీ హాల్ మిగిలిన పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరగా గ్రామస్తులు కోరిన పను లు పూర్తి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో 'బ్రేక్‌ఫాస్ట్' పథకం అభినందనీయం..

- విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన అమ్మ వెంకటేష్
- ఆల్ ఇండియా స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**జమ్మికుంట జూన్ 17 ప్రజాతీర్పు**



తెలంగాణ రాష్ట్ర విద్యార్థిని విద్యార్థులందరికీ నూతన విద్యా సంవత్సరం ప్రారంభానికి శుభాకాంక్షలు తెలిపిన ఆల్ ఇండియా స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్. బుధవారం రోజున జమ్మికుంట పట్టణంలో ఆయన మాట్లాడుతూ...నేడు తెలంగాణ రాష్ట్రం ప్రజాపాలనలో భాగంగా విద్యా విభాగానికి నూతన ఉరవడి చెడుతున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నూతన నాంది పలికి స్కూళ్లలో గాని జూనియర్ కళాశాలలో గాని నూతనంగా ఏర్పాటు చేసినటువంటి బ్రేక్ఫాస్ట్ ఏర్పాటుచేసి విద్యార్థుల ఆరోగ్య భద్రతను కాపాడుతూ రానున్న రోజుల్లో విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా అన్ని సౌకర్యాలతో కూడిన విద్యను అందించాలని ఏర్పాటు చేయడం జరిగిందని ,ఇటువంటి మహోన్నతమైనటువంటి నూతన పథకాలను ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తును గొప్పగా తీర్చిదిద్దే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆల్ ఇండియా స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ ఈ సందర్భంగా తెలియజేస్తున్నట్టు తెలిపారు.



## మందు బంధు కార్యక్రమంపై ఎక్సైజ్ ఎస్ఐ సాయికుమార్ అవగాహన సమావేశం

**మంథని, జూన్ 17 (ప్రజాతీర్పు)**

మంథని మండలంలోని గాజులపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో మద్యం దుకాణదారులతో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎక్సైజ్ ఎస్ఐ డి. సాయికుమార్ మద్యం దుకాణదారులకు ప్రభుత్వం చేపడుతున్న "మందు బంధు" కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, మద్యం విక్రయాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అక్రమ విక్రయాలకు పాల్పడవద్దని సూచించారు. అలాగే "మందు బంధు" కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు దుకాణదారులు సహకరించాలని పిలుపునిచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా ప్రజలకు అవగాహన కల్పించడం, చట్ట నిబంధనలను పాటించడం, సమాజంలో బాధ్యతాయుతంగా వ్యవహరించడం వంటి అంశాలపై దుకాణదారులకు సూచనలు చేశారు. సమావేశంలో సర్పంచ్ కారెంగుల సుధాకర్, కానిస్టేబుల్స్ రఘుపతి, సాయన్న పలువురు మద్యం దుకాణ నిర్వాహకులు పాల్గొన్నారు.



## జమ్మికుంట మండల ఫోటో స్టూడియోల బంద్ జయప్రదం:

నూతన ధరలు రేపటి నుండి అమలు

**జమ్మికుంట జూన్ 17 ప్రజాతీర్పు**

జమ్మికుంట మండలంలోని ఫోటో స్టూడియోల యజమానులు చేపట్టిన బంద్ విజయవంతమైందని, ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఫోటోగ్రాఫర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఎండి. ముస్తఫా పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన ఐకమత్యాన్ని, సహాయ సహకారాలను కొనసాగించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రస్తుతం మార్కెట్‌లో ముడిసరుకుల ధరలు, ప్రింటింగ్ ఖర్చులు మరియు స్టూడియో సంబంధిత వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ భారాన్ని దృష్టిలో ఉంచుకుని, తప్పనిసరి పరిస్థితుల్లో ఫోటో స్టూడియోల సేవల ధరలను స్వల్పంగా సవరించడం జరిగింది. ఈ నూతన ధరలు రేపటి (జూన్ 18) నుండి మండలంలోని అన్ని స్టూడియోలలో అమలులోకి వస్తాయి" అని స్పష్టం చేశారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు చిన్నింటి నాగేందర్, జమ్మికుంట మండల అధ్యక్షులు ఎండి. ముస్తఫా, ఉపాధ్యక్షులు యండి. అజార్, ప్రధాన కార్యదర్శి దొడ్డె ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు పొనగంటి విజయ్రాజులతో పాటు ఫోటోగ్రాఫర్లు రత్నకుమార్, రాంబాబు , రవి, సునీల్ , ఉపేందర్, తోట రాజేందర్, గౌతం, నాని, శ్రీను, ప్రవీణ్, అంబాల హరీష్, సురోజు శ్రీనాథ్, మడుపు సంతోష్, జానీ, ప్రేమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన అగ్గిమల్ల సర్పంచ్ కంకణాల వసంత లక్ష్మణ్

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) జూన్17**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం లోని అగ్గిమల్ల గ్రామంలో ఇందిరమ్మ గృహ పథకం కింద నిర్మించిన నూతన గృహం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. అగ్గిమల్ల గ్రామ సర్పంచ్ కంకణాల వసంత గారి చేతుల మీదుగా శ్రీమతి ఉప్పులేటి ప్రయాంక జాలెందేర్ వారి నూతన ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కంకణాల వసంత లక్ష్మణ్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. పేద కుటుంబాలకు సొంత గృహం కల్పించాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా ఇందిరమ్మ గృహ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. నూతన గృహఉప్పు లేట్ ప్రయాంక జలంధర్ గారి కుటుంబ సభ్యులు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తిరుపతి వార్డసభ్యులుకంకణాల వెంకన్న, చిట్యాల శంకర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తుళ్ళ అజయ్ సట్టా ఎల్లయ్య జి పి ఒ కిషన్ గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మకుమార్ గారికి కృతజ్ఞలు తెలిపారు.

## ట్రాక్టర్ ట్రైలర్ చోరీ కేసు ఛేదించిన పోలీసులు

- ముగ్గురు నిందితుల అరెస్ట్ -- చోరీ సొత్తు స్వాధీనం
- సీఐ నాగరాజు, ఎస్ఐ యయాతి రాజు నేతృత్వంలో విజయవంతమైన దర్యాప్తు

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, జూన్ 17(ప్రజా తీర్పు )**



అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామంలో ఈ నెల 13న నమోదైన ట్రాక్టర్ ట్రైలర్ చోరీ కేసును అశ్వారావుపేట పోలీసులు ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన ట్రాక్టర్ ట్రైలర్‌తో పాటు మరో ట్రైలర్, డబుల్ బ్లేడ్ డిస్క్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నారాయణపురం గ్రామానికి చెందిన బత్తుల నాగేశ్వరరావుకు చెందిన ట్రాక్టర్ ట్రైలర్ చోరీకి గురికావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో మంగళవారం అశ్వారావుపేట మండలంలోని పాపిడిగూడెం రోడ్ శివారులో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ట్రాక్టర్‌తో ట్రైలర్‌ను తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో కట్టూరి సుందరబాబు (పి. అంకంపాలెం గ్రామం, జీలుగుమిల్లి మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్), జక్కుల చిన్ని అలియాస్ నాగేశ్వరరావు (నారాయణపురం గ్రామం, అశ్వారావుపేట మండలం), నరదల ప్రసాద్ (నారాయణపురం గ్రామం) చోరీలకు పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో వారిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఒంటరిగా పార్క్ చేసి ఉన్న ట్రాక్టర్లు, వాటి విడిభాగాలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. నారాయణపురం గ్రామంలో చోరీ చేసిన ట్రాక్టర్ ట్రైలర్‌ను అంకంపాలెం గ్రామ సమీపంలోని పామాయిల్ తోటలో దాచిపెట్టి, అనంతరం సత్తుపల్లి ప్రాంతంలో విక్రయించేందుకు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు వివరించారు. అలాగే మరో ట్రాక్టర్ ట్రైలర్‌తో పాటు డబుల్ బ్లేడ్ డిస్క్ చోరీ వ్యవహారం కూడా దర్యాప్తులో వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి చోరీకి గురైన ట్రాక్టర్ ట్రైలర్, మరో ట్రైలర్, డబుల్ బ్లేడ్ డిస్క్‌ను స్వాధీనం చేసుకుని, వారిని దమ్మపేట న్యాయస్థానం ముందు హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. ఈ కేసును ఛేదించడంలో అశ్వారావుపేట సీఐ నాగరాజు, ఎస్ఐ యయాతి రాజు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు తెలిపారు.



## దర్శిని నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 17**

భైంసా పట్టణంలో నర్సింగ్ విద్యను అభ్యసించే విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన దర్శిని నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళాశాల భవనాన్ని ప్రారంభించి, విద్యా సంస్థ నిర్వాహకులను అభినందించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన నర్సింగ్ విద్య అందుబాటులోకి రావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో నైపుణ్యం కలిగిన నర్సింగ్ సిబ్బందికి ప్రస్తుతం విస్తృత అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. నర్సింగ్ విద్య ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు సమాజానికి సేవ చేసే అవకాశం కూడా లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కళాశాల భైంసా మరియు పరిసర ప్రాంతాల విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.



## ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ రద్దు సరికాదు..

- తెలంగాణ రాష్ట్ర వార్డుమెంబర్ ఫోరం మహిళా అధ్యక్షురాలు గాంధారి సుజాత..

**కోరుట్ల జూలై 17 (ప్రజాతీర్పు)**

గ్రామ పంచాయతీ లో సర్పంచ్, ఉప సర్పంచ్ లకు జాయింట్ చెక్ పవర్ అలాగే కొనసాగించాలని.. ఉప సర్పంచ్ లకు చెక్ పవర్ రద్దు నిర్ణయం పట్ల ప్రభుత్వం పునరాలోచన చేయాలని తెలంగాణ రాష్ట్ర వార్డుమెంబర్ ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గాంధారి సుజాత అన్నారు.. కోరుట్ల మండల ఉప సర్పంచ్ ల సమావేశం లో గాంధారి సుజాత శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపసర్పంచుల చెక్ పవర్, హక్కుల విషయమై సరైన కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా కోరుట్ల మండల ఉప సర్పంచ్ల ఫోరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు..కోరుట్ల మండల ఫోరం అధ్యక్షులుగా సూరినేని అరుణ్ కుమార్,ఉపాధ్యక్షులుగా శ్రీభాషవేణి రమేష్,శ్రీమతి సౌమ్య క్రాంతి,ప్రధాన కార్యదర్శిగా సుదవేని మహేష్, కోశాధికారిగా ఎల్పుల అంబేద్కర్ ని ఎన్నుకున్నారు.



## ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం

**రామడుగు, జూన్ 17 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

ఇటీవల నిర్వహించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ప్రతిష్ఠాత్మకమైన ట్రిపుల్ ఐటీ బాసరలో సీటు సాధించిన రామడుగు మండలం రుద్రారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పల్లి ప్రణయను పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సింగిల్ పేరెంట్ కుటుంబానికి చెందిన ప్రణయ సాధించిన విజయం పాఠశాలకు గర్వకారణంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు కలిసి స్వచ్ఛందంగా విద్యార్థిని ప్రణయకు రూ.31 వేల నగదు పురస్కారాన్ని అందజేసి ఆమె ఉన్నత విద్యాభ్యాసానికి తమ వంతు ప్రోత్సాహాన్ని అందించారు. అలాగే, ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల్లో పాఠశాల టాపర్‌గా నిలిచిన వెలుముల శ్రీచరణ్‌ను ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఇటీవలే పాఠశాలలో ఉద్యోగ విరమణ పొందిన తేరాల రమేష్ విద్యార్థికి రూ.10,516 నగదు పారితోషికంతో పాటు జ్ఞాపికను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రుద్రారం గ్రామ సర్పంచ్ యశోద, రంగసాయిపల్లి ఉపసర్పంచ్ అరుణ్ భగత్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ గుర్రం అనసూయ, మండల తహసీల్దార్ అరుణ్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల విజయాలు గ్రామానికే గర్వకారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందానికి, దాతలకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సమాజంలో అభద్రత భావం కల్పించే వారిపై కఠిన చర్యలు

- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్ 17**

సూర్యాపేట జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ హెచ్చరించారు. సమాజంలో అభద్రతా భావాన్ని సృష్టించే వారిపై, ఇరు వర్గాల దాడులు, మద్యం మత్తులో దాడులకు పాల్పడే యువతపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టాం, కఠిన చర్యలు తీసుకుంటాం అని ఆయన స్పష్టం చేశారు, నాన్ బెయిలబుల్ వారెంట్స్ తో జైలుకు పంపడం, రౌడీ షీట్స్ నమోదు చేసి ప్రతి నెలా పోలీస్ స్టేషన్ కు పిచి కౌన్సిలింగ్ చేస్తాం. ప్రజలను ఇబ్బందులకు గురి చేసినా, సమాజంలో అభద్రతా వాతావరణం కల్పించిన అలాంటి వారిని ఉపేక్షించం, చట్టాన్ని ఉల్లంఘిస్తే కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సినదే అన్నారు. సందర్భాన్ని తీవ్రతను బట్టి ఫ్రెండ్లీ పోలీసింగ్ పక్కన బెట్టి చట్టానికి పని చెప్తాం అని హెచ్చరించారు. పాత నేరస్తులు, తీవ్రమైన కేసుల్లో ఉన్న నిందితుల పై నిఘా ఉన్నది ఎక్కడ తిరుగుతున్నారు అనేది పరిశీలించడానికి వ్యక్తిగత వివరాలు, ఫోన్స్ జియో టాగింగ్ చేసి ప్రత్యేక బీట్ బృందాలతో పర్యవేక్షణ చేస్తున్నాం. కాలనీల్లో రోడ్ల వెంట అడ్డాల చేసుకుని ఇబ్బందులు పెడుతున్న ఆకతాయిల సమాచారాన్ని ఫోటోలు, విడియోలు తీసి 8712686026 కు పోలీసు వారికి సమాచారం ఇవ్వండి వివరాలు గోప్యంగా ఉంచుతాం. ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటాం.

# శ్రీరాంపూర్-1 గనిపై కార్మికుల సమస్యలపై ఐఎన్టీయూసి ఆధ్వర్యంలో బాయిబాట, గేట్ మీటింగ్

(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల మండల్) జూన్ 17



శ్రీరాంపూర్ ఏరియా ఎస్ ఆర్ పి-1 గనిపై కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐఎన్టీయుసి యూనియన్ ఆధ్వర్యంలో బయిబాట (గేట్ మీటింగ్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఎన్టీయుసి సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు శ్రీ జెట్టి శంకర్ రావు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, గత బీఆర్ఎస్/టిఆర్ యస్ ప్రభుత్వ హయాంలో మరియు టీబీజీకేఎస్ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికుల సంఖ్య 65 వేల నుంచి 40 వేల వరకు తగ్గించబడిందని, ఒక్క కొత్త బొగ్గు గనిని కూడా ప్రారంభించలేదని విమర్శించారు. సింగరేణి సంస్థ రూ.11,500 కోట్ల మిగులు నిధులు కలిగి ఉండగా, ప్రస్తుతం రూ.50 వేల కోట్లకు పైగా బకాయిల భారంలోకి నెట్టబడిందని పేర్కొన్నారు. దీనికి ప్రధాన కారణం బీఆర్ ఎస్/టిఆర్ఎస్ ప్రభుత్వంమే నన్నారు, అలాగే కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎంఎండీఆర్ చట్టం కారణంగా తెలంగాణ ప్రాంతంలోని బొగ్గు బ్లాకులు సింగరేణికి దక్కకుండా పోయాయని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఐఎన్టీయుసి సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి.జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి కార్మికుల ప్రధాన సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి జరుగుతోందని తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితిని 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలకు పెంచడం, కార్మికులకు ప్రమాద బీమాను రూ.1.50 కోట్లకు పెంచడం, సహజ మరణ బీమాను రూ.10 లక్షలకు వర్తింపజేయడం, పదవీ విరమణ పొందిన కార్మికులకు కూడా రూ.30 లక్షల ప్రమాద బీమా వర్తింపజేయడం వంటి కీలక నిర్ణయాలు కార్మిక కుటుంబాలకు భరోసా కల్పించాయని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి లాభాల్లో వాటా ఇప్పించిన ఘనత కూడా ఐఎన్టీయుసి యూనియన్‌కే దక్కుతుందని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వేతనాలు, వైద్య సదుపాయాలు, వసతి సౌకర్యాల కల్పన కోసం చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సింగరేణిలో కొత్త గనుల ఏర్పాటు, ఎక్స్‌టెన్షన్ గనుల పనులు ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్మికుల అలవెన్సులపై చెల్లిస్తున్న ఆదాయపన్నును రీయింబర్స్ చేయించే దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు.మారు పేర్లు, కోర్టు కేసులు వంటి పెండింగ్ సమస్యలను కూడా త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

అదేవిధంగా కార్మికుల సొంత ఇంటి పథకం అమలుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారిపై లిక్కర్ డాన్ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రాజకీయ మర్యాదలను పాటించాలని, అనుచిత వ్యాఖ్యలను మానుకోవాలని, లేని పక్షంలో కార్మిక క్షేత్రంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. డాక్టర్ బి.జనక్ ప్రసాద్ సారథ్యంలో ఐఎన్టీయుసి యూనియన్ సింగరేణి కార్మికుల ప్రధాన సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క శ్రీరాంపూర్ పర్యటన సందర్భంగా 335 మంది డిపెండెంట్ అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడం ఐఎన్టీయుసి కృషికి నిదర్శనమని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు: కేంద్ర నాయకులు సిహెచ్ భీమ్ రావ్, కలవేణి శ్యామ్, గరిగ స్వామి, పి తిరుపతి రాజు, పేరం రమేష్, వెంకటేశ్వర్లు, పిట్ కార్యదర్శి పి. శ్రీధర్, సెంట్రల్ నాయకులు రావుల అనిల్, బ్రాంచ్ నాయకులు యమ్. వెంకటేష్, ఎంబడి తిరుపతి, నాయకులు జొన్నల కుమార్, ఇ. నరసింహ స్వామి, కార్మికులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఐలాపూర్ శివారులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి - 6 మంది అరెస్ట్

కోరుట్ల జూన్ 17 ప్రజాతీర్పు

నమ్మదగిన సమాచారం మేరకు కోరుట్ల పోలీసులు బుధవారం ఐలాపూర్ గ్రామ శివారులో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా పేకాట ఆడుతున్న 6 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి పేకాట నిర్వహణకు ఉపయోగిస్తున్న నగదు రూ.12,280, 6 మొబైల్ ఫోన్లు, 3 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.పేకాట వంటి జూద కార్యకలాపాలు చట్టవిరుద్ధమని, ప్రజలు ఇటువంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కోరుట్ల పోలీసులు సూచించారు. తమ పరిసర ప్రాంతాల్లో ఏవైనా అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

## జగిత్యాల చిన్నారి శ్వేష్ట అరుదైన ఘనత ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) జూన్17




జగిత్యాలకు చెందిన లంకన్నగారి శ్వేష్ట రెడ్డి అనే 2 సంవత్సరాల 11 నెలల 22 రోజుల బాలిక అరుదైన ఘనత సాధించింది.ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ లో శ్వేష్ట రెడ్డి చోటు దక్కించుకుంది. భారతదేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల రాజధానులను కేవలం 1 నిమిషంలో గుర్తుచేసి, అత్యంత వేగంగా చెప్పిన టాడ్లర్‌గా రికార్డు సృష్టించింది. 2023 జూన్ 17న హైదరాబాద్‌లో జన్మించిన శ్వేష్ట రెడ్డి, జగిత్యాలకు చెందిన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మీనారాయణ- పద్మలత ల మనుమరాలు ఈ ఘనతను 2026 జూన్ 8న సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆమె ప్రతిభను గుర్తించిన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2026, జూన్ 8న అధికారికంగా ధృవీకరించగా రెండు రోజుల క్రితం శ్వేష్ట రెడ్డికి సర్టిఫికెట్ అందించారు. "ఫాస్టెస్ట్ టాడ్లర్ టు రీకాల్ క్యాపిటల్స్ ఆఫ్ ఆల్ ఇండియన్ స్టేట్స్ అండ్ యూనియన్ టెరిటరీస్" విభాగంలో ఆమెకు ఐబిఆర్ అచీవర్ సర్టిఫికెట్, మెడల్ అందజేశారు. చిన్న వయసులోనే అసాధారణ జ్ఞాపకశక్తిని ప్రదర్శించిన శ్వేష్ట ఘనత రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. తల్లి,తండ్రి వేధస్విని- పవన్ ల సంతోషం "చిన్నప్పటి నుంచే శ్వేష్టకి మ్యాప్స్, రాష్ట్రాల పేర్లంటే చాలా ఇంట్రెస్ట్. ఆటగా మొదలై, రోజూ ప్రాక్టీస్ చేస్తూ ఇంత పెద్ద రికార్డు తీసుకొచ్చింది. మా కూతురు సాధించినది చూసి గర్వంగా ఉందని పేరెంట్స్ సంతోషంగా చెప్పారు.అమ్మమ్మ -తాత మునిపట్ల లక్ష్మీనారాయణ -పద్మలత "శ్వేష్ట సాధన మా కుటుంబానికే కాదు, తెలంగాణకు కూడా గర్వకారణం. టీచర్లు, బంధువులు అందరి ప్రోత్సాహంతోనే ఇది సాధ్యమైంది. భవిష్యత్తులో ఇంకా పెద్ద లక్ష్యాలు ఛేదించాలని కోరుకుంటున్నాం.




## "విద్యా కావాలి... వ్యాపారం కాదు... విద్యార్థు ల భవిష్యత్తు తీర్చిదిద్దండి.

(పగడాల రామారావు. ప్రజాతీర్పు గార్ల మండల ప్రతినిధి) జూన్ 17

గార్ల. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు తల్లిదండ్రుల విజ్ఞప్తి విద్యను వ్యాపారంగా కాకుండా సేవగా చూడాలి. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం మీపై నమ్మకం ఉంచి పాఠశాలలకు పంపిస్తున్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి విద్యాసంస్థపై ఉంది.అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా, "యూనిఫాం మా స్కూల్‌లోనే కొనాలి, బూట్లు మా దగ్గరే తీసుకోవాలి, పుస్తకాలు మా వద్ద నుంచే కొనాలి" అనే నిబంధనలు విధించడం సరైన పద్ధతి కాదు. తల్లిదండ్రులకు తమకు అనుకూలమైన చోట నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేసే స్వేచ్ఛ ఉండాలి. పాఠశాలలు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి విలువలు, క్రమశిక్షణ అందించడంపై దృష్టి పెట్టాలి. విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపడం బాధాకరం. పాఠశాలలు డబ్బు సంపాదించే కేంద్రాలుగా కాకుండా, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఆలయాలుగా ఉండాలి. విద్యా వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని కాపాడే విధంగా అన్ని ప్రైవేట్ పాఠశాలలు వ్యవహరించాలని కోరుతున్నాము.

## ఎగ్లాస్పూర్ గ్రామానికి ఉపాధి హామీ పథకం కింద 10 లక్షల నిధుల మంజూరు

మంథని, జూన్-17 (ప్రజాతీర్పు)

మంథని మండలం ఎగ్లాస్పూర్ గ్రామ అభివృద్ధి కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంజిఎన్ఆర్ఈజిఎస్ క్రింద రూపాయలు 10 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధుల మంజూరుతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం కలగనుంది. నిధుల మంజూరులో సహకరించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ దుద్దిళ్ల శ్రీను బాబు పట్ల ఎగ్లాస్పూర్ గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, ఎస్సీ సెల్ మంథని మండల ఉపాధ్యక్షుడు ఆర్ల నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంథని సదానందం, మాజీ వార్డు సభ్యుడు బూడిది రంజిత్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరుకావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ సహకరిస్తున్నందుకు సంబంధిత నాయకత్వానికి వారు ధన్యవాదాలు తెలిపారు. మంజూరైన నిధులతో గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.




## ప్రజా సమస్యలపై పోరాటలకు సిద్ధం కండి.

- మోడీ మోసాలను ఎండగట్టేందుకు
- ఆగస్టు 6 నుండి సీపీఐ పాదయాత్రలు. సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ
- సీపీఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కార్యక్తలకు పిలుపు

హుస్నాబాద్ జూన్ 17 ప్రజా తీర్పు

దేశాన్ని పాలిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ లక్షల కోట్ల అప్పులు చేసి దేశ సంపదనంత కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నాడని సీపీఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ధ్వజమెత్తారు.బుధవారం అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ లో హుస్నాబాద్ మండల కౌన్సిల్ సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి చాడ వెంకటరెడ్డి మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రధాని నరేంద్ర మోడీ రూ.214 లక్షల కోట్ల అప్పులు చేసి దేశ ప్రజలపై పన్నుల రూపంలో భారం పెంచుతున్నాడని దేశవ్యాప్తంగా ఆగస్టు 6 నుండి సీపీఐ పాదయాత్రలు చేసి సెప్టెంబర్ 1 న ఢిల్లీలో ఆందోళన కార్యక్రమాలకు, కార్యకర్తలు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్రతిష్ట వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులు వెంటనే మంజూరి చేయాలని పేదలకు ఇచ్చే ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయాలకు అతీతంగా ఇవ్వాలని చాడ వెంకటరెడ్డి సిఎం రెవంత్ రెడ్డిని కోరారు.ఈకార్యక్రమంలో సీపీఐ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, మండల సహాయ కార్యదర్శి పొదిల కుమారస్వామి, మండల నాయకులు జంగ విజయ, కొయ్యడ కొమురయ్య, అయిలేని మల్లారెడ్డి, పిట్టల మొగిలయ్య, మౌటం బాలయ్య, పుదరి రఘుపతి, పెద్ది నిర్మల, దండుగుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## నకిలీ విత్తన వ్యాపారులపై పోలీసుల ఉక్కుపాదం

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 17

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా తాండూర్,భీమారం పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు నకిలీ పత్తి విత్తనాలను సరఫరా చేస్తున్న విక్రేతపై బుధవారం పీడీ చట్టాన్ని అమలు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా గిద్దలూరు గ్రామానికి చెందిన వూస సుబ్బారావు రామగుండం కమిషనరేట్ పరిధిలోని తాండూర్, భీమిని,భీమారం, బెల్లంపల్లి-2 టౌన్, తాళ్లగురిజాల, నెన్నెల,చెన్నూర్ మండలాల్లో ఏజెంట్లను నియమించుకుని నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ ఏడాదిలో వూస సుబ్బారావుపై రెండు కేసులు నమోదైనట్లు తెలిపారు.సులభంగా డబ్బు సంపాదించేందుకు అక్రమ మార్గాలను అనుసరిస్తున్నట్లు వెల్లడించారు.తాండూర్ సీఐ దేవయ్య,ఎస్ఐ ప్రసాద్ నిందితుడికి పీడీ ఉత్తర్వులను అందజేసి చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు.సీపీ మాట్లాడుతూ,వూస సుబ్బారావు 2021 నుంచి 2025 వరకు గత ఐదు సంవత్సరాలుగా నకిలీ పత్తి విత్తనాల రవాణా,నిల్వ, విక్రయాలకు సంబంధించిన అనేక క్రిమినల్ కేసుల్లో పాలుపంచుకున్నాడని తెలిపారు. నిందితునిపై 10-06-2021న పీడీ చట్టం అమలు చేయగా, దానిని ప్రభుత్వం ధృవీకరించిందని పేర్కొన్నారు.పీడీ చట్టం అమలైన తర్వాత కూడా తన వైఖరిని మార్చుకోకుండా అదే తరహా నేరాలకు పాల్పడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్, మంచిర్యాల జిల్లా,కొమురంభీం-ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో మొత్తం తొమ్మిది కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్, కొమురంభీం- ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని అమాయక రైతులను నకిలీ పత్తి విత్తనాలను అసలు విత్తనాలుగా నమ్మించి మోసం చేస్తున్నాడని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి నకిలీ విత్తనాలను తీసుకువచ్చి రైతులను మోసం చేస్తున్నాడని,తెలిపారు. ఏడాది వ్యవధిలో రెండుసార్లు పట్టుబడినట్లువివరించారు. నకిలీ విత్తనాల అక్రమ వ్యాపారం చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు తమ ప్రవర్తనను మార్చుకోకుండా కొనసాగితే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ చట్టాన్ని అమలు చేస్తామని హెచ్చరించారు. నకిలీ విత్తనాల తయారీ, అక్రమ సరఫరాకు పాల్పడిన నేరస్తుడిపై పీడీ చట్టం అమలుకు కృషి చేసిన బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్,తాండూర్ సీఐ దేవయ్య,ఎస్ఐ ప్రసాద్‌లను సీపీ అభినందించారు.


## కోర్కల్ లో ఇసుక రీచ్ ను ప్రారంభించిన వొడితల ప్రణవ్..

- దశాబ్దాల కల నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్.
- ప్రభుత్వ నిర్ణయంతో చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజల్లో వెల్లివిరిసిన ఆనందం,జై కాంగ్రెస్ జై ప్రణవ్ అంటూ దద్దరిల్లిన ఇసుక ప్రాంగణం.
- స్వయం ఉపాధి వైపు కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు..
- బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో దోచుకొని దాచుకుంటే,కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో సంపద సృష్టించి పేదలకు పంచుతున్నాం..

జమ్మికుంట జూన్ 17 ప్రజాతీర్పు



ఇసుక విషయంలో గత ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరించి సంవత్సరానికి 400 కోట్ల ఆదాయం తీసుకొస్తే,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి కల్పిస్తూ సుమారు పదకొండు (1100) వందల కోట్ల పై చిలుకు ఆదాయాన్ని ప్రణాళిక బద్ధంగా ఆదాయాన్ని ప్రభుత్వానికి సమకూరుస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం రోజున వీణవంక మండలం కోర్కల్ గ్రామ మానేరు పరివాహక ప్రాంతంలో ఇసుక రీచ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రారంభించారు.ఈ సందర్భంగా కోర్కల్ గ్రామంలో ప్రసిద్ధ మహిమకలిగిన లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ నిర్ణయంతో చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ పెద్ద ఎత్తున ప్రభుత్వానికి,దీనికి అన్ని విధాలుగా కృషి చేసిన హుజురాబాద్ ఇంచార్జి ప్రణవ్ బాబు కు మద్దతుగా భారీ ఎత్తున జై కాంగ్రెస్ జై ప్రణవ్ అంటూ నినాదాలు చేశారు.ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రాంత ప్రజల కోరికను తాము నెరవేర్చామని ప్రభుత్వం సూచించే యాప్ విధానాలు పాటించి ఇసుక సరఫరా చేసుకోవాలని కోరారు.ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సాయం తో పాటు న్యాయం చేస్తామని ఇప్పుడు ఆది రుజువయ్యింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కోర్కల్ గ్రామ సర్పంచ్,ఇసుక రీచ్ అధికారి,వీణవంక మండల కాంగ్రెస్ నాయకులు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020